లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్:
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను..
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో లక్ష్యం తెలుగు దిన/మాస పత్రిక, టివిలతోపాటు
లక్ష్యం (టివి) ఎలక్ట్రానిక్ మీడియా నందు పనిచేయుటకు రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా నందు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, మండలవారీగా విలేఖరులు కావలెను. బ్రాంచ్ మేనేజర్లు, ఆర్.సి. ఇన్‌ఛార్జ్‌లు కావలెను. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కెమెరామెన్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్, పేపర్ మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ డిజైనర్స్ అర్జంటుగా కావలెను.
చిన్న పత్రికల ముద్రణకు మావంతు చేయూతనిచ్చే సంకల్పంతో రాయితీతో ముద్రించగలము
మీడియా రంగం నందు అనుభవజ్ఞులైన సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
పి. శివరామ ప్రసాద్ యాదవ్
జనరల్ మేనేజర్
94946 53330
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్
63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:14 సంచిక:4 బుధవారం 4-3-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## మనుషులకీ వన్య ప్రాణులకీ మధ్య
# సంఘర్షణ నివారణకు 'హనుమాన్'

- అటు వన్యప్రాణులు, ఇటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల సంరక్షణ హనుమాన్ ఫౌండేషన్ ప్రధాన కర్తవ్యం
- అటవీ సరిహద్దు గ్రామాల ప్రజల రక్షణ, జీవనోపాధి కల్పనకు చర్యలు
- కట్టుదిట్టంగా వన్యప్రాణి సంరక్షణ చర్యలు
- విజయవంతంగా కుంకీ ఆపరేషన్స్
- హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



**మంగళగిరి,లక్ష్యం న్యూస్:**
'వసుధైక కుటుంబం అనే ఉన్నతమైన సిద్ధాంతాన్ని బలంగా నమ్మే దేశం మనది. సమస్త జీవకోటి, వన్యప్రాణులు ఇందులో అంతర్భాగం. మానవ మనుగడకు ప్రకృతి సమతుల్యత, వన్యప్రాణుల సంరక్షణ అత్యంత ముఖ్యం. దీనిని దృష్టిలో పెట్టుకొనే అటవీ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ ప్రాజెక్ట్ (హీలింగ్ అండ్ నర్చ్యూరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్, ఎయిడ్ అండ్ నర్సింగ్ ఆఫ్ వైల్డ్ లైఫ్) ముందుకు తీసుకొచ్చామ'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వన్య ప్రాణుల వల్ల పంట, పశు సంపదకి నష్టంతోపాటు మావన భద్రతకు ముప్పు కలిగించే సంఘటనలు పెరుగుతున్నందున ఈ నూతన వ్యవస్థకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం ఉదయం హనుమాన్ పేరుతో 100 ప్రత్యేక ర్యాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ వాహనాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు అ ప్రారంభించారు. వీటిలో వన్య ప్రాణుల సంరక్షణతోపాటు వాటికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు అంబులెన్స్, రెస్క్యూ వాహనాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "హనుమాన్ ప్రాజెక్ట్ మానవ-వన్యప్రాణి మధ్య ఉన్న సంఘర్షణను నివారించడం, తగ్గించడం కోసం రూపకల్పన చేసిన సమగ్ర సాంకేతిక, శాస్త్రీయ కార్యక్రమం. ఈ ప్రాజెక్టు ద్వారా అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ, వారి జీవనోపాధికి భద్రత కల్పించడం, వన్యప్రాణుల సంరక్షణ చర్యలు మరింత కట్టుదిట్టంగా ముందుకు తీసుకువెళ్లబోతున్నాం. వన్యప్రాణులను సంరక్షిస్తూనే పంటలు, పశువులు, ప్రజల ప్రాణాలు, ఆస్తుల సంరక్షణ చేపట్టేలా హనుమాన్ ప్రధాన కర్తవ్యం. ఏదైనా సంఘటన చోటు చేసుకున్నప్పుడు తక్షణ ప్రతిస్పందన, ఉపశమన చర్యలు, పరిహారం చెల్లింపు వ్యవస్థల్ని హనుమాన్ ఫౌండేషన్ నిర్వర్తిస్తుంది. పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, పోలీస్ శాఖలతోపాటు ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్తుంది.

**- గ్రామ స్థాయిలో 'వజ్ర' బృందాలను సిద్ధం చేస్తున్నాం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా తీసుకొచ్చిన ఈ హనుమాన్ ప్రాజెక్ట్ కోసం పూర్తి సాంకేతికతతో కూడిన 100 వాహనాలను ప్రారంభించాం. అందులో 93 ర్యాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ వాహనాలు కాగా, మరో 7 వాహనాలు వన్యప్రాణుల సంరక్షణతో పాటు వాటికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు అవసరమైన అంబులెన్స్ లు ఉన్నాయి. వీటికి



అనుసంధానంగా విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, బైర్లుటిల్లో నాలుగు వైల్డ్ లైఫ్ రెస్క్యూ అండ్ ట్రీట్మెంట్ సెంటర్లు, 19 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంచాం. ప్రతి వాహనంలో అటవీ రేంజ్ ఆఫీసర్, జంతు వైద్య సిబ్బంది, ట్రైబల్ హెల్పర్స్ (గిరిజన), పారా వెటరేనియన్స్ తో కూడిన పూర్తి స్థాయి వ్యవస్థ ఉంటుంది. గ్రామ స్థాయిలో వన్య జీవి రక్షక్ (వజ్ర)లను అటవీ శాఖ ఆధ్వర్యంలో తయారు చేస్తున్నాం. వీరికి రెస్క్యూ కిట్లు అందిస్తున్నాం. గ్రామ స్థాయిలో పాములు, ఇతర జంతువుల నుంచి ఎదురయ్యే సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే విధంగా వారికి శిక్షణ ఇచ్చాం.

**- పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మానవ-వన్యప్రాణి సంఘర్షణలో జరిగిన నష్టానికి ఎప్పటికప్పుడు పరిహారం కూడా చెల్లించేస్తున్నాం. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో ఈ తరహా కేసులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,107 వరకు నమోదు కాగా పరిహారం కింద దాదాపు రూ. 4 కోట్లు చెల్లించాం. ఇది బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అందించిన భరోసా. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా, నష్టపోయిన పంటలకు ఇచ్చే నష్టపరిహారం మొత్తాన్ని గణనీయంగా పెంచాం. జంతువుల దాడిలో మనిషి చనిపోతే ఇచ్చే పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గాయపడిన వారికి ఇచ్చే పరిహారం రూ.2 లక్షలు చేశాం. పశువులు చనిపోతే మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లిస్తున్నాం.

చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగుల సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ఇప్పటి వరకు 8 ఆపరేషన్స్ విజయవంతంగా పూర్తి చేసి ఏనుగుల బారి నుంచి ప్రజలకు, పంటలకు రక్షణ కల్పించాం.



**- ఏఐ సహాయంతో వన్యప్రాణుల కదలికలు**

వన్యప్రాణుల కదలికలను పర్యవేక్షించడానికి ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. దీనిని పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించాం. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో జంతువుల వచ్చే ముందు ముందస్తు హెచ్చరికలు ఇచ్చే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం. వన్యప్రాణుల వల్ల మానవ భద్రతకు ముప్పు కలగకుండా వశుధైక కుటుంబంలా కలిసి బతికే లక్ష్యంతో హనుమాన్ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చాం. ఈ ప్రాజెక్ట్ కోసం అటవీశాఖ అధికారులు, ఫ్రంట్ లైన్ సిబ్బంది ఎంతో అంకితభావంతో కష్టపడి పని చేశారు. వారందరి సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అలాగే వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటి, ఈస్టర్న్ ఘాట్స్ కన్జర్వేషన్ సొసైటీ వంటి నిబద్ధతతో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. కలిసి జీవిద్దాం. కలిసి అభివృద్ధి చెందుదాం" అని అన్నారు.

**- 100కు పైగా హనుమాన్ వాహనాలకు ప్రారంభోత్సవం**

పూర్తి అధునాతన సాంకేతికతతో రూపొందించిన 100కు పైగా హనుమాన్ వాహనాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు జెండా ఊపి ప్రారంభించారు. అందులో 19 ర్యాపిడ్ రిలీఫ్ రెస్పాన్స్ వాహనాలు ఉన్నాయి. వన్యప్రాణులు గాయపడిన సందర్భాల్లో వాటిని తరలించేందుకు వీలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో వీటిని సిద్ధం చేశారు. వీటితోపాటు స్పాట్ లో చికిత్స అందించేందుకు వీలుగా ఆంబులెన్స్ లు, కాంపా వాహనాలు ఉన్నాయి. హనుమాన్ డిజిటల్ యాప్, అధునాతన సాంకేతికతతో అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన జి.పి.ఎస్. ట్రాకింగ్ సిస్టంను ప్రారంభించారు. అంతకు ముందు అటవీశాఖకు సంబంధించి వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన సిబ్బంది, సేవలు అందిస్తున్న ఎన్జీవోలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్యాలరీలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆసక్తిగా తిలకించారు. మొదట ర్యాపిడ్ రిలీఫ్ రెస్పాన్స్ వాహనాలు, హనుమాన్ ఆంబులెన్స్ లను పరిశీలించి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ పరిధిలో సంచరించే వన్యప్రాణులు వివరాలు, సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, రెస్క్యూ ఆపరేషన్స్ లో వినియోగించే కిట్లు, జనావాసాల్లోకి వచ్చిన పులులు లాంటి వన్య మృగాలను బంధించే బోన్లు, అటవీశాఖ పరిధిలో పెరిగే ఔషదాల మొక్కలు, ఉత్పత్తుల వివరాలను అధికారులు, ఎన్జీవోలు గ్యాలరీల రూపంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. ఈస్ట్రన్ ఘాట్స్ లో సంచరించే కింగ్ కోబ్రా తదితర పాముల వివరాలు తెలియజేస్తూ ఇచ్చిన ప్రజంటేషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ శ్రీ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు శ్రీ పి. మల్లికార్జునరావు, అటవీశాఖ ఐటీ సలహాదారు శ్రీ పి. నాగేశ్వరరావు, అటవీశాఖ సలహాదారు శ్రీ అంకారావు, రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శ్రీ రాహుల్ పాండే, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి తమిమ్ అన్సారియా, 6వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ అనంతర వెబినార్‌లో
# తయారీ ప్రోత్సాహం..

**న్యూ ఢిల్లీ నుంచి**
ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ ఆర్థిక వృద్ధిని నిలబెట్టడానికి మరియు బలోపేతం చేయడానికి ప్రభుత్వ నిబద్ధతను బలోపేతం చేస్తుందని, పరిశ్రమ మరియు వాటాదారులు కొత్త ప్రపంచ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం అన్నారు.



"ఆర్థిక వృద్ధిని నిలబెట్టడం మరియు బలోపేతం చేయడం" అనే ఇతివృత్తంతో బడ్జెట్ అనంతర వెబినార్ సిరీస్ యొక్క రెండవ విడతలో ప్రసంగించిన ప్రధానమంత్రి, భారతదేశం యొక్క దిశ మరియు సంకల్పం స్పష్టంగా ఉన్నాయని నొక్కి చెప్పారు - "మరిన్ని నిర్మించండి, మరింత ఉత్పత్తి చేయండి, మరింత కనెక్ట్ అవ్వండి, మరింత ఎగుమతి చేయండి."ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్న పరివర్తనను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ సరఫరా గొలుసులు పునర్నిర్మించబడుతున్నాయని మరియు ప్రపంచం నమ్మకమైన మరియు స్థితిస్థాపక తయారీ భాగస్వాముల కోసం చూస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు."ఈ పాత్రను దృఢంగా నెరవేర్చడానికి భారతదేశానికి అవకాశం ఉంది" అని ఆయన అన్నారు, దేశం యొక్క బలమైన ఆర్థిక వృద్ధి 'విక్షిత్ భారత్' దార్శనికతకు బలమైన పునాదిని అందిస్తుందని అన్నారు.తయారీ, లాజిస్టిక్స్, మీపీజులు మరియు పట్టణ కేంద్రాలు ఆర్థిక వ్యవస్థకు ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన స్తంభాలు అని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. తయారీ ఎగుమతులను పెంచుతుంది, పోటీతత్వ మీపీజులు వశ్యత మరియు ఆవిష్కరణలను నడిపిస్తాయని, ప్రస్తుత బడ్జెట్ ఈ రంగాలన్నింటినీ బలోపేతం చేసిందని ఆయన అన్నారు.అనేక దేశాలతో భారతదేశం యొక్క స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి మోదీ, భారతీయ వ్యాపారాలకు "చాలా పెద్ద అవకాశాల తలుపులు" తెరిచి ఉన్నాయని అన్నారు. అయితే, పరిశ్రమలు నాణ్యత విషయంలో ఎప్పుడూ రాజీ పడకూడదని ఆయన హెచ్చరించారు. FTA-ఆధారిత మార్కెట్ యాక్సెస్‌ను పూర్తిగా ఉపయోగించుకోవడానికి ప్రపంచ వినియోగదారుల ప్రాధాన్యతలను అధ్యయనం చేయాలని మరియు వినియోగదారు-స్నేహపూర్వక, అధిక-నాణ్యత ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని ఆయన వ్యాపారాలను కోరారు.ప్రధాన సామర్థ్యాలను బలోపేతం చేయడం మరియు తయారీలో అడ్డంకులను తొలగించడం లక్ష్యంగా ప్రభుత్వ చొరవలను ప్రధానమంత్రి హైలైట్ చేశారు. వాణిజ్య పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అంకితమైన అరుదైన భూమి కారిడార్లు మరియు కంటైనర్ తయారీ వంటి దృష్టి కేంద్రీకరించిన ప్రాంతాలు వీటిలో ఉన్నాయి.బయోలాజిక్స్ మరియు తదుపరి తరం చికిత్సలకు భారతదేశాన్ని ప్రపంచ కేంద్రంగా ఉంచడం లక్ష్యంగా బడ్జెట్‌లో ప్రకటించిన 'బయోఫార్మా శక్తి మిషన్' గురించి కూడా ఆయన ప్రస్తావించారు.MSMEల గురించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, ఇటీవలి వర్గీకరణ సంస్కరణలు చిన్న సంస్థలలో విస్తరణ భయాన్ని తొలగించాయని అన్నారు. ప్రభుత్వం క్రెడిట్ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభతరం చేస్తూనే, మీపీజులు ఉత్పాదకతను పెంచాలి, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలి మరియు ప్రపంచ విలువ గొలుసులు మరియు డిజిటల్ ప్రక్రియలలో కలిసిపోవాలని ఆయన నొక్కి చెప్పారు.

# కుంభాభిషేక మహోత్సవానికి
## ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆహ్వానం...

**అమరావతి లక్ష్యం న్యూస్:** ఇంద్రకీలాద్రిపై ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో జరిగే కుంభాభిషేక మహోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును క్యాంప్ కార్యాలయంలో దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్ కలిసి ఆహ్వానపత్రిక అందించారు. స్వామివార్ల చిత్రపటం, ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు




ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చారు.

## లోక్‌సభ మాజీ స్పీకర్ జి.ఎం.సి. బాలయోగికి
# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులు



**టీడీపీ కేంద్ర కార్యాలయం,మంగళగిరి,లక్ష్యం న్యూస్:**
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు మాజీ లోక్‌సభ స్పీకర్, దివంగత నేత జి.ఎం.సి. బాలయోగి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్. అమర్ నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్. రాజశేఖర్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, ఎన్నారై విభాగం రాజశేఖర్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్ తదితరలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో ఆయన పోషించిన పాత్రను రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని నేతలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్. అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రం నుంచే కాకుండా, భారత దేశ చరిత్రలోనే లోక్‌సభ స్పీకర్ స్థాయికి ఎదిగి, సభా మర్యాదలను కాపాడటంలో బాలయోగి గారు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేము. పార్లమెంట్‌లో ఆయన చూపిన సమయస్ఫూర్తి, హుందాతనం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ కేంద్రం నుండి రాష్ట్రానికి అందాల్సిన సహాయ సహకారాలను, నిధులను తీసుకురావడంలో ఆయన విశేష కృషి చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన నిరంతరం తపించేవారని గుర్తుచేసుకున్నారు. బాలయోగి గారు పార్టీలో అత్యంత క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని చంద్రబాబు నాయుడు గారికి ఆయన అత్యంత ప్రీతిపాత్రమైన, నమ్మకస్థుడైన నాయకుడిగా ఉండేవారని ఎస్సీ సామాజిక వర్గం నుండి వచ్చి, అత్యున్నత స్పీకర్ స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం బడుగు, బలహీన వర్గాలకు గర్వకారణం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పరితపించేవారని పేర్కొన్నారు. బాలయోగి గారు వదిలి వెళ్ళిన ఆశయాలను, విలువలను తెలుగుదేశం పార్టీ తూచా తప్పకుండా పాటిస్తుందని తెలిపారు.




**వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరం హోలీ. చెడుపై గెలిచిన మంచికి సంకేతం హోలీ. సమత, మమతలకు చిహ్నంగా, పేదా- పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు చూడకుండా రంగుల్లో అంతా కలిసిపోయి ఆనందాలను పంచుకునే హోలీ పండుగ సందర్భంగా శు భాకాంక్షలు.**
**...నారా లోకేష్,విద్య, ఐటి శాఖల మంత్రి.**

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి
# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి,లక్ష్యం న్యూస్:**
పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, అటవీ శాఖకి సంబంధించిన అంశాలపై చర్చిస్తున్నారు
- జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధి నిధుల కేటాయింపు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై చర్చ
-రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ల పనుల గురించి తెలిపి అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్స్ నిర్మించడం ద్వారా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయవచ్చని వివరించారు
- నీటిపారుదలశాఖ పరిధిలోని డ్రైనేజ్ ల్లో పూడిక తీత అంశాన్ని ప్రస్తావించిన ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు. వేసవిలో పూడిక తీత పనులు చేపట్టి రైతులు పంటలు వేసేలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



- అటవీ శాఖ చేపట్టిన హనుమాన్ ప్రాజెక్ట్ వివరాలను ముఖ్యమంత్రివర్యులకు తెలియజేశారు
- అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోపై పలు అంశాలపై మాట్లాడుకోవాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ రోజు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి గారి నివాసంలో సమావేశం జరుగుతోంది.

# సంపాదకీయం

## మసకబారుతున్న ..

పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రలో 34 ఏళ్ల పాటు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్ష కూటమి , ఒక్కసారి అధికారం కోల్పోయాక తిరిగి కోలుకోలేనంతగా బలహీనపడటం భారత రాజకీయాల్లో ఒక హెచ్చరిక.కమ్యూనిస్టుల తొలినాళ్ల విజయానికి భూసంస్కరణలు వెన్నెముకగా నిలిచాయి. పేద రైతులకు భూమిని పంచడం ద్వారా వారు పటిష్టమైన ఓటు బ్యాంకును సృష్టించుకున్నారు. అయితే, కాలక్రమేణా ఆ భూమి చిన్న చిన్న ముక్కలై, వ్యవసాయం లాభసాటిగా లేక యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం ప్రారంభమైంది. వ్యవసాయంపై ఆధారపడిన పాత తరం తర్వాత వచ్చిన కొత్త తరం ఆకాంక్షలను గుర్తించడంలో సిపిఎం విఫలమైంది.దాదాపు మూడు దశాబ్దాల పాలన తర్వాత, రాష్ట్రంలో పారిశ్రామికీకరణ అవసరమని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య వేగంగా అడుగులు వేశారు. అయితే, టాటా నానో ప్లాంట్ కోసం సింగూర్‌లోనూ, కెమికల్ హబ్ కోసం నందిగ్రామ్‌లోనూ బలవంతంగా భూసేకరణ చేపట్టడం పార్టీకి శాపమైంది. వ్యవసాయం మన పునాది.. పరిశ్రమ మన భవిష్యత్తు అనే నినాదం క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరలేదు. ఫలితంగా, తమను నమ్ముకున్న రైతాంగం తమకు వ్యతిరేకంగా మారుతుంటే కమ్యూనిస్టులు గ్రహించలేకపోయారు.సుదీర్ఘ పాలన వల్ల పార్టీ క్యాడర్‌లో విపరీతమైన అహంకారం పెరిగింది. గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న సమస్యల నుండి పోలీసు స్టేషన్ల వరకు అంతా పార్టీ కనుసన్నల్లోనే నడిచేది. ఈ పార్టీతంత్రం సామాన్య ప్రజలకు భారంగా మారింది. చివరకు మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ మా-మతి-మానుష్ అంటే తల్లి-నేల-ప్రజలు నినాదంతో ప్రజల్లోకి వెళ్లినప్పుడు, కమ్యూనిస్టుల ఉక్కుకోటలు పేకమేడల్లా కూలిపోయాయి.2011లో అధికారం కోల్పోయిన తర్వాత, కమ్యూనిస్టుల ఓటు బ్యాంకును మమతా బెనర్జీ తన సంక్షేమ పథకాలతో పూర్తిగా తనవైపు తిప్పుకున్నారు. ఉచిత బియ్యం, సైకిళ్లు , కన్యాశ్రీ వంటి పథకాలు గ్రామీణ ఓటర్లను టీఎంసీకి శాశ్వత మద్దతుదారులుగా మార్చాయి. కమ్యూనిస్టులు సిద్ధాంతాలకే పరిమితం కాగా, మమత ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి పెట్టారు.కమ్యూనిస్టులు బలహీనపడటంతో ఏర్పడిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి బీజేపీకి అవకాశం దక్కింది. ముందు మమతను దించాలి, ఆ తర్వాత మనల్ని మనం చూసుకోవచ్చు అనే భావనతో కమ్యూనిస్టుల ఓటు బ్యాంకులో గణనీయమైన భాగం బీజేపీ వైపు మళ్లింది. 2019 ఎంపీ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు ఒక్క సీటు కూడా గెలవలేక సున్నాకే పరిమితం కావడం వారి దయనీయ స్థితికి అద్దం పడుతోంది.సిద్ధాంతపరమైన మొండితనం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారకపోవడం, ప్రజల మనోభావాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం బెంగాల్ కమ్యూనిస్టులను పతనం అంచుకు నెట్టాయి. ప్రస్తుతం బెంగాల్ రాజకీయాల్లో వారు మనుగడ కోసం పోరాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. శ్రామిక వర్గ జయకేతనం 'ఎర్రజెండా'భారత్‌లో శతవసంతాలుదాటి నూరేళ్ళ పండుగ జరుపుకుంటోంది. 1925డిసెంబర్ 25నపుట్టిన భారత కమ్యూనిస్ట్ పార్టీ ఈ ఏడాదితో వందేండ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుంది. మార్క్సిస్టు మూల సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న వర్గ పోరాటంతో ప్యారిస్ కమ్యూన్ ఏర్పడినప్పటికీ అది వేళ్ళమీద లెక్కబెట్టుకునే రోజులే మనుగడలో ఉంది. ప్యారిస్ కమ్యూన్ గుణపాఠం తీసుకొని వ్లాదిమిర్ ఇల్విచ్ లెనిన్ రష్యాలో శ్రామిక వర్గ రాజ్యాంగ యంత్రం అనే మార్క్సిస్టు సిద్ధాంతం వెలుగులో 1919 అక్టోబర్ విప్లవం విజయవంతం చేశాడు.సువిశాల భూభాగం,ప్రజాబాహుళ్యంగల రష్యాలో ఎర్రజెండా ఆవిర్భావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రామిక వర్గంపై ఆ ప్రభావం పడింది. మార్క్సిస్టు సిద్ధాంత కర్తలు ఏర్పాటు చేసుకున్న 'కమ్యూనిస్టు ఇంటర్నేషనల్'కూడా ప్రపంచం అంతటా ఎర్రజెండా విస్తరణకు బాటలు వేసింది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐకి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. భారత స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేయడంతో పాటు బొంబాయి డాక్ కార్మికుల సమ్మె లాంటి చారిత్రక తిరుగుబాటుకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించింది. భారత దేశం కంటే ఆలస్యంగా ఎర్రజెండా ఆవిర్భావం జరిగిన పొరుగు దేశం చైనాలో మావో నేతృత్వంలో 1949లోనే విప్లవం విజయవంతమైంది . అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకి రాగలిగినప్పటికీ ఇండియాలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ దశలోనే ఉంది.విభిన్న భౌగోళిక వాతావరణం, విభిన్న జీవన విధానాలు, సంస్కృతి,వర్గ పొందికల్లో వ్యత్యాసాల మూలంగా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ అధికారం లోకి రాలేకపోయింది. ఇదే సమయం లో తెలుగు నాట ముఖ్యంగా నైజాం రాజరికం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో భూస్వామ్య శృంఖలాలు తెంచడంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైనది.ఆంధ్రమహాసభ కార్యక్రమం లో రహస్యంగా ప్రవేశించి గ్రంథాలయ ఉద్యమం,రాత్రి బడులు లాంటి చిన్న చిన్న సంస్కరణలు ద్వారా రైతాంగ ఉద్యమానికి పునాదులు వేసింది.చివరకు అది 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' గా మారి ఐదు లక్షల గ్రామాలకు ఎర్రజెండా విస్తరించింది."దున్నే వానికే భూమి"కీలక నినాదం ను ముందుకు తేవడం ద్వారా దేశంలో భూసంస్కరణలు అమలు జరపడానికి కమ్యూనిస్టుల పోరాటమే మూలం.దేశ స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే తొలిదశ ఎన్నికల్లో తలపడి నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ అధికారం లోకి రాకపోయినప్పటికీ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా నిలిచి పోరాడింది.బారత కార్మిక వర్గంలో తనదైన పునాదులు విస్తరించుకున్నది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా ఎన్నికల ద్వారా సంకీర్ణ రాజకీయ అధికారం పంచుకున్న కమ్యూనిస్టు పార్టీలు అటు తర్వాత పశ్చిమ బెంగాల్, త్రిపుర,కేరళ వంటి కీలక రాష్ట్రం లలో అదికారంలోకి రాగలిగినప్పటికీ కేంద్రం లో అధికారం చేపట్ట గలిగిన స్థితి రాలేదు.ఒకానొక దశలో జ్యోతిబస్ కు సంకీర్ణ రాజకీయాల్లో ఆ అవకాశం వచ్చినప్పటికీ సైద్ధాంతిక వెలుగు లో ఆనాటి సిపియం పార్టీ తిరస్కరణ తో ఆ అవకాశం చేజారింది. నూరేళ్ళ కమ్యూనిస్టు పార్టీ ప్రయాణం లో కష్టాలు,కన్నీళ్ళతో నే ఎర్రజెండా చరిత్రను నిలబెట్టుకుంది.కార్మికవర్గంలోనూ, రైతాంగం లోనూ నీతి, నిజాయితీ లతో ఉద్యమాలు నిర్మించి అనేకమైన త్యాగాలతో,రక్త తర్పణాలతో చారిత్రిక చాళ్ళను నిర్మించుకుంది ఎర్రజెండా, భారతదేశంలో కాల,మాన పరిస్థితులు, శత్రువులను అంచనా వేయడంలో,సరైన పోరాటం పందాలను ఎన్నిక చేసుకోవడంలో విఫలం అయిన కమ్యూనిస్టు పార్టీ, వివిధ రకాల సూత్రీకరణలతో అతివాద,మితవాద తప్పిదాలకు గురై చీలికలు,పేలికలుగా మారి తనకు తానే బలహీనం అయ్యింది.1955సార్వత్రిక ఎన్నికల నాటికి దేశంలో ప్రధాన ప్రతిపక్షం గా నిలిచిన కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టు విధానాలు ప్రజల్లో ప్రచారంలో పెట్టినప్పటికీ అధికార కాంగ్రెస్ సోషలిస్టు ప్రచారాన్ని అధిగమించలేకపోయింది. సైద్ధాంతిక గందరగోళం మధ్య సరైన పంథాలో పయనం సాగించలేకపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది.

# అమరావతిలో హైకోర్టు జస్టిస్ బంగ్లాలు

విజయవాడ, మార్చి 3,లక్ష్యం న్యూస్:
అమరావతి రాజధాని ప్రాంతంలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ లోని సూపర్ బ్లాక్ కె ఎఫ్ ప్రాంతంలో ఈ జస్టిస్ బంగ్లాను నిర్మించారు. ప్రతి బంగ్లా దాదాపు 2019 గజాల విస్తీర్ణలో మొత్తం 775 చదరపు అడుగుల నిర్మాణంతో విస్తృతంగా రూపొందించారు. అన్ని బంగ్లాలు ఒకే వరుసలో చక్కని ప్రణాళికతో నిర్మించారు. అయితే ఇటీవలే భారత ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. న్యాయమూర్తుల హోదాకు తగినట్టుగా ఈ నివాసాల్లో అన్ని అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రతి బంగ్లాను గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ గా నిర్మించారు. విశాలమైన హాల్, బెడ్ రూమ్స్ నూతన టెక్నాలజీ వసతులతో ఈ బిల్డింగులు సిద్ధమయ్యాయి.జస్టిస్ బంగ్లా మధ్యలో సుమారు 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఒక పెద్ద సెంట్రల్ పార్కును అభివృద్ధి చేస్తున్నారు. పిల్లలు ఆడుకునేందుకు స్థలం, పెద్దల కోసం జిమ్ ఏరియా నరకమార్గాలు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.



చుట్టూ పచ్చదనంతో ప్రశాంత వాతావరణ ఉండేలా ఈ పార్కును ప్లాన్ చేశారు. జస్టిస్ అవసరాల కోసం ప్రత్యేకంగా క్లబ్ హౌస్, గెస్ట్ హౌస్ నిర్మాణానికి కూడా పునాది వేశారు. ఇది సుమారు 6300 గజాల స్థలంలో 50వేల చదరపు అడుగుల విస్తీర్ణతో మూడు అంతస్తులో నిర్మిస్తున్నారు.ఇక పిచ్చుకల పాలెం ప్రాంతంలో జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణం కూడా వేగంగా కొనసాగుతుంది. సుమారు 4.83 ఎకరాల విస్తీర్ణలు ఈ అకాడమీ నిర్మిస్తున్నారు. ఇక్కడ 500 మంది కూర్చోనే ఆడిటోరియం, క్లాస్ రూమ్స్, సెమినార్ హాళ్లు, మూడ్ కోర్టు హాల్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఎనిమిది అంతస్తుల హాస్టల్ భవనం కూడా నిర్మిస్తున్నారు. జస్టిస్ సిటీ ప్రాంతం.. ఔ1,ఔ2, ఇ5, ఇ6 రోడ్ల మధ్యలో ఉంది. సీడ్ ఆక్సిస్ రోడ్ నుంచి ఈ ప్రాంతానికి చేరుకునేలా 2.5 కిలోమీటర్ల కొత్త తారు రోడ్లు వేశారు. లోపల 12 మీటర్ల వెడల్పుతో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేశారు. మొత్తంగా చూస్తే ఒకప్పుడు గ్రాఫిక్స్ అని విమర్శించిన అమరావతి ఇప్పుడు నిజమైన కట్టడాలతో తన ఉనికిని చాటుకుంటుంది. జస్టిస్ సిటీలో జస్టిస్ బంగ్లాల ప్రారంభం రాజధాని అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా మారింది.

# గల్ఫ్ దేశాల్లో ఇండియన్స్ కోసం భారత్ వ్యూహాలు

న్యూఢిల్లీ, మార్చి 3,లక్ష్యం న్యూస్:
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావణం నెలకొంది. దీంతో గల్ఫ్ దేశాల్లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. వాళ్ల చదువులకు ఆటంకం ఏర్పడటమే కాకా భద్రతాపరంగా ముప్పును ఎదుర్కొంటు న్నారు. 2025 నాటి గణాంకాల ప్రకారం 150 దేశాల్లోని యూనివర్సిటీలు, స్కూళ్లలో మొత్తంగా 18.80 లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. వీళ్లలో పశ్చిమాసియాలోనే దాదాపు 5 లక్షల మంది ఇండియన్ స్టూడెంట్స్ ఉన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. దీంతో ఇక్కడ భారతీయులకు అనుగుణంగా ఉండే సిలబస్‌నే బోధిస్తారు. అందుకే భారతీయ విద్యార్థులు ఇక్కడ చదవుకునేందుకు ప్రాధాన్యం చూపిస్తారుకేంద్ర గణాంకాల ప్రకారం చూసుకుంటే జంఇలో అత్యధికంగా 2,53,832 మంది భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. తర్వాతి స్థానాల్లో సౌదీ అరేబియా (75,830), కువైట్(50,000), ఖతార్(49,346), ఒమన్ (44,847), బహ్రెయిన్ (28,620), ఇజ్రాయెల్(900) దేశాలు ఉన్నాయి. దాదాపు 5 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఈ దేశాల్లో చదువుకుంటున్నారు. అక్కడ మార్చి 2న 10వ తరగతి, 12వ తరగతి సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు జరగాల్సి ఉంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వాటిని కూడా వాయిదా వేశారు. మరోవైపు ఉపాధి కోసం పశ్చిమాసియాకు వచ్చిన భారతీయుల సంఖ్య దాదాపు 80 లక్షలు ఉంటుంది




# నేడు మాచర్ల మున్సిపల్ సాధారణ సమావేశం

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
మాచర్ల పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన జరగనున్నట్లు మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాచర్ల శాసన సభ్యులు హాజరు కానున్నట్లు, కౌన్సిలర్లు అందరూ సమావేశానికి హాజరు కావాలని, అధికారులు అందుబాటులో ఉండాలని కమీషనర్ కోరారు.

# ప్రణాళికాబద్ధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధి

రాయచోటి ,మార్చి 03:లక్ష్యం న్యూస్:ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అన్నమయ్య జిల్లాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో డిడిఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూప్రజల సంక్షేమము మరియు అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రాజెక్టు జలధార రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఆదర్శంతెలిపారు.జిల్లా యంత్రాంగం కష్టపడి పని చేస్తే వచ్చే గుర్తింపుకు అన్నమయ్య జిల్లా ఒక ఉదాహరణ అని చెప్పారు.ప్రణాళిక బద్ధంగా జిల్లా అభివృద్ధికి డిడిఆర్సి ఒక గొప్ప వేదిక అన్నారు.ప్రజల సంక్షేమము మరియు అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్షమని, ప్రాజెక్టు జలధార రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఆదర్శమని జిల్లా యంత్రాంగం కష్టపడి పనిచేస్తే వచ్చే గుర్తింపుకు అన్నమయ్య జిల్లా ఒక ఉదాహరణ అని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మదనపల్లి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో... రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశాన్ని ప్రారంభిస్తూ ముందుగా గత డి డి ఆర్ సి సమావేశంలో జరిగిన ముఖ్యమైన అంశాలపై తీసుకున్న చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులు... మంత్రులకు, జిల్లా కలెక్టర్కు, సంయుక్త కలెక్టర్కు, ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు వివరించారు. దీనిపై స్పందించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన ఏ విధంగా అందించాలి అనే దృక్పథంతో అధికారులందరూ పనిచేయాలని వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు కమిటీ సభ్యులకు వివరించారు. వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధక శాఖలు.వ్యవసాయ శాఖపై... జిల్లాలో వేరుశెనగ ఉలవ తదితర పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని యూరియా కొరత లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలపగా స్పందించిన పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కొన్ని ప్రాంతాలలో యూరియా కొరత ఉందని దీనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు దీనిపై మాట్లాడిన ఇన్చార్జి మంత్రివర్యులు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు ఉద్యానవన శాఖ జిల్లా అధికారి, అన్నమయ్య జిల్లాలో పండిస్తున్న ముఖ్య ఉద్యానవన పంటలు సాగు విస్తీర్ణం ముఖ్యమైన పథకాలు తదితర అంశాల పై కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లాలో అత్యధిక జీవీఏ అందించే ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు. మామిడి రైతులకు ఫ్రూట్ కవర్లను అందించడం ద్వారా 75% అధిక ఆదాయాన్ని పొందగలుగుతున్నారని వివరించారు. సూక్ష్మ నీటిపారుదల శాఖపై సంబంధిత జిల్లా అధికారి అన్నమయ్య జిల్లాలో సాగు విస్తీర్ణం భవిష్యత్తు ప్రణాళికలను కమిటీ సభ్యులకు వివరించారు. మొబైల్ యాప్ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను వినియోగించే విధానాన్ని రైతులందరికీ అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఇన్చార్జి మంత్రివర్యులు సూచించారు. ×ఇంజనీరింగ్ శాఖలు×ఇంజనీరింగ్ శాఖలైన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, రహదారులు మరియు భవనాల శాఖ, హౌసింగ్ శాఖ, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా శాఖ, నీటిపారుదల శాఖ మరియు భూగర్భ జల శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖల అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పల్లె పండుగ పనులు సజావుగా జరుగుతున్నాయని కొన్ని బిల్లులు రావాల్సి ఉందని వివరించారు. రహదారులు మరియు భవనాల శాఖ జిల్లా అధికారి అన్నమయ్య జిల్లాలో చేపడుతున్న రహదారులు గుంతల పూడిక కార్యక్రమం ప్రస్తుత స్థితిగతులను వివరించారు. జిల్లాలో చేపడుతున్న పేదలందరికీ ఇల్లు ఎన్టీఆర్ హౌసింగ్ పథకం పై సంబంధిత జిల్లా అధికారి ఇప్పటివరకు పూర్తయిన ఇళ్ళ సంఖ్య, పూర్తి కావాల్సిన ఇళ్ళు తదితర అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఫారం పాండ్స్, పశువుల కొట్టాలు, సీసీ రోడ్లు తదితర అంశాలను సంబంధిత జిల్లా అధికారి కమిటీ సభ్యులకు వివరించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు జలజీవన్ మిషన్ పై సంబంధిత జిల్లా అధికారి వివిధ అంశాలను వివరించారు.భూగర్భ జలాల పెరుగుదలకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించిన మంత్రులుఅన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు జిల్లా యంత్రాంగం ప్రాజెక్టు జలధర ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు చేసిన కృషిని మంత్రులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సాగునీటి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అడవి పల్లి రిజర్వాయర్ శ్రీనివాసపురం రిజర్వాయర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రధాన కాలువ పనులు జరికోనా ప్రాజెక్టు తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారి కమిటీ సభ్యులకు వివరించారు. తాగునీటిపై ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ కొంతమంది ఆర్ఓ ప్లాంట్లను నడిపే వ్యక్తులు సరైన అనుమతులు లేకుండా ప్రజలకు త్రాగునీరును నమ్ముతున్నారని కలెక్టర్ కు తెలపగా నేను పై స్పందించిన జిల్లా కలెక్టర్ ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ మరియు జిల్లా పంచాయతీ శాఖ అధికారులను తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారువైద్యం, విద్య, సంక్షేమంవైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి.... అన్నమయ్య జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలు జిల్లాలో అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డాక్టర్ల కొరత తదితర అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది కొరత లేకుండా చూడాలని పలువురు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ మరియు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 9 మరియు 10వ తరగతిల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని గత సంవత్సరం నవంబర్ నుండి జిల్లా కలెక్టర్ గారు ప్రారంభించారని దీనిపై స్పందించిన విద్యాశాఖ డైరెక్టర్ అన్నిజిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లుగా వివరించారు. మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై పలు అంశాలను డిఆర్సి కమిటీ సభ్యులకు వివరించారు. డిఆర్డిఏ శాఖ అధికారి శాఖకు సంబంధించిన వివిధ అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. దీనిపై ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు పక్కాగా అమలవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా భూగర్భ జలాలు పెరిగాయని ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రంగానికి సీఎం అభినందనలు తెలిపారన్నారు. మిగిలిన జిల్లాలు కూడా అన్నమయ్య జిల్లాను ఒక కేసు స్టడీగా తీసుకోవాలని చెప్పడం మనందరికీ గర్వకారణం అన్నారు. విద్యుత్ లో 100 కోట్లు ఆదా చేయడం జిడిపిలో జిల్లాకు 1100 కోట్లు అదనంగా ఆదాయం పెరగడంపై జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అధికార యంత్రాంగం కష్టపడి పని చేస్తే వచ్చే గుర్తింపుకు అన్నమయ్య జిల్లా ఒక ఉదాహరణ అన్నారు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాగునీరు రోడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని గత ప్రభుత్వంలో నిలిపివేసిన పెండింగ్ పనులను పరిష్కరిస్తున్నామన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహచర ఎమ్మెల్యేలు అధికారుల సహకారంతో జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉండేలా చర్యలు చేపడుతున్నామని ఏదైనా పెండింగ్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని గోశాలల కోసం రైతుల సమర్పించిన దరఖాస్తులను అధిక సంఖ్యలో మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ప్రాజెక్టు జలధర విజయవంతంగా అమలవడంతో భూగర్భ జలాలు పెరిగినందుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. రాయచోటి నియోజకవర్గం సంబంధించిన పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఇన్చార్జి మంత్రిను మరియు జిల్లా కలెక్టర్ ను కోరారు.

# అంగన్వాడీల అరెస్టులపై నిరసన ప్రదర్శన

**(టంగుటూరు) కొండేపి మార్చి 3 లక్ష్యం న్యూస్:**
విజయవాడ నిరసన ప్రదర్శనకై వెళ్తున్న అంగన్ వాడీ కార్యకర్తలను అరెస్ట్ ను నిరసిస్తూ సిపిఐ సిపిఎం కెవిపి నాయకులు అంగన్వాడి కార్యకర్తలు మంగళవారం టంగుటూరు అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు అరెస్ట్ చేసినవాని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల కోసం ధర్నా చేస్తున్నటువంటి వారిని అక్రమంగా అరెస్ట్ చేసి ఇతర ప్రాంతాలు తరలించడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వంలో 42 రోజులపాటు అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం కోసం ధర్నా చేస్తే అప్పటి ప్రతిపక్షం ఇప్పటి ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా సమస్యలు పరిష్కారం కాకపోవటంతో ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలన్న పిలుపు మేరకు ధర్నా చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టి రాము ఏఐటిసి నాయకులు టీ ప్రభాకర్, క్రాంతి వసంత, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గౌరనంద మహాప్రభు జన్మ దినోత్సవ వేడుకలు



**తెనాలి మార్చి 03(లక్ష్యం న్యూస్)**

స్థానిక గాంధీ నగర్ లోని కుసుమ హరినాధ మందిరంలో గౌరానంద మహాప్రభు 501 వ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అత్తోట అరుణ కుమారి భజన బృందం కీర్తనలు ఆలపించారు. గౌరానంద మహాప్రభుకు అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపారు. రాచపూడి సుజాత మోహన్ రావు గౌరనంద మహాప్రభు విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు ముద్దా భక్తుని రమణయ్య,ఇ.యల్. వి.అప్పారావు. దుర్గాప్రసాద్, పి. శ్రీనివాసరావు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. స్వీకరించారు.

# పరీక్ష సామాగ్రి పంపిణీ



**తెనాలి మార్చి 03 (లక్ష్యం న్యూస్)**

స్థానిక సుందరయ్య నగర్, ఇందిరానగర్,ఎడ్ల లింగయ్య కాలనీ సోమవారం అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన దావ మరియు మైకేల్( సతీష్ ) జన్మదినోత్సవం సందర్భంగా పదవ తరగతి చదువుతున్న10మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష అట్ట, లాంగ్ స్కేల్, మ్యాథమేటికల్ బాక్స్, పెన్, పెన్సిల్ పంపిణీ చేశారు. డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కటివరపు పుల్లయ్య, కంభం విజయ్, డి పరంజ్యోతి ,ఆశా కార్యకర్త శ్రీలత, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్ - కేసు నమోదు



**కొల్లిపర మార్చి 03 (లక్ష్యం న్యూస్)**

మండలంలో ఈరోజు చిలుమూరు నుంచి తెనాలి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను చక్రాయపాలెం వద్ద పట్టుకొని వారి మీద కేసులు నమోదు చేసి రెండు ట్రాక్టర్లను సీజ్ చేయడమైనది. ఈ విధంగా అక్రమంగా ఇసుక తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోబడును అని కొల్లిపర యస్.ఐ యన్.సి ప్రసాద్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఎంసీ ప్రసాద్తోపాటు స్టేషన్ సిబ్బంది ఇద్దరు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## పులిగడ్డలో ఎంవీకే శత జయంతి వేడుకలు



**అవనిగడ్డ మార్చి 3 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ అభివృద్ధి ప్రదాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలి అభిమానులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో కృష్ణారావు విగ్రహానికి నాగిడి రాంబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలి రామ్మోహనరావు, చెన్ను గాంధీ, మండలి శేషు, నాగిడి శివనాగేశ్వరావు, మండలి హరిబాబు, చెన్ను బాబూరావు, చెన్ను శివాజీ, సింగోతు నాగమల్లేశ్వరావు, మండలి వెంకటేశ్వరావు, భోగాది రాధాక్రిష్ణ, భోగాది శ్రీనివాసరావు, మండలి రామకృష్ణ, మండలి ఉదయభాస్కర్, మండలి సుధీర్, మండలి ప్రమోద్, మండలి శివప్రసాద్, నాగిడి శ్రీకాంత్, బొప్పన అభిషేక్, మండలి సాయి పాల్గొన్నారు.




అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ఉన్మాదానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న వామపక్షాలు. ఇరాన్ లో దాడులకు పాల్పడుతున్న అమెరికా ఇజ్రాయిల్ దేశాల ఉన్మాద చర్యలను వామపక్షాల నేతలు తీవ్రంగా ఖండించారు. పశ్చిమ ఆసియా లో శాంతియుత వాతావరణానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మచిలీపట్నం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు.సిపిఎం సీనియర్ నాయకులు శర్మ, నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు చిరువోలు జయరావు, టీ. చంద్రపాల్,పి.నాగయ్య,సిపిఐ నాయకులు మోదమూడి రామారావు, సిపిఐ కార్యదర్శి బడుగు చైతన్య,రత్నకుమారి, ఎర్రంశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## చంద్రగ్రహణం కారణంగా అన్నవరం శ్రీ సత్యదేవుని ఆలయం మూసివేత.



**అన్నవరం లక్ష్యం ప్రతినిధి....**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈరోజు చంద్రగ్రహణం పగల 3. 20 నిమిషాలకు ప్రారంభమై రాత్రి 6.47 నిమిషాలకు ముగుస్తున్న సందర్భంగా ఉదయం 10 గంటల నుండి ఆలయమును మూసివేశారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి త్రినాధరావు మాట్లాడుతూ చంద్ర గ్రహణం సందర్భంగా ఉదయం 10 గంటల నుండి ఆలయమును మూసివేసి గ్రహణం అనంతరము ఆరు గంటల 47 నిమిషములకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించి శ్రీ స్వామివారికి పూజలు నిర్వహించి తిరిగి రేపు ఉదయం యధావిధిగా ఆలయమును తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఈ లోపు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ప్రధానార్చకుల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధ రావు, ప్రధానార్చకులు కోటాసుబ్బయ్య, ఇంద్రగంటి సుధీర్, ఆలయ పర్యవేక్షణ అధికారి పప్పులు రమణ, ప్రోటోకాల్ అధికారి గణపతి, దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అద్దంకి నాంచారమ్మ తల్లి సేవలో మండలి వెంకట్రామ్












**అవనిగడ్డ మార్చి 3 లక్ష్యం న్యూస్**

దివిసీమలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా భాసిల్లుతున్న కోడూరు మండలం విశ్వనాథపల్లిలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం ఘనంగా జరుగుతోంది. మంగళవారం అమ్మవారి ప్రధాన జాతర మహోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తోట సూర్య వెంకట నరసింహారావు, దేవస్థానం ఈఓ టీవీవీ మోహనరావు, ధర్మకర్తలు తోట సోమశేఖర్ ఘనంగా సత్కరించారు. ఆలయ పూజారి అమ్మవారి ఆశీస్సులు అందించారు. అనంతరం ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ శిబిరాన్ని మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్వాకాన్ని కూటమి ప్రభుత్వం సరిచేస్తోంది

## -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**నాగాయలంక మార్చి 3 లక్ష్యం న్యూస్**

చోడవరంలో 782మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాన్ని కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం నాగాయలంక మండలం చోడవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చోడవరం రెవిన్యూ విలేజ్ పరిధిలోని 782మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా రైతుల భూ హక్కు పత్రాలపై నాటి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన ఫోటో వేసుకొని రైతుల్లో అభద్రతాభావం నెలకొల్పారన్నారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతుకు వారి పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో అందిస్తోందని తెలిపారు. దీనికి తోడు






ఈసారి పాస్ బుక్ జారీ చేసే ముందే, రైతులు వివరాలు సరి చూసుకునే అవకాశం కల్పించి, తప్పులు ఉంటే సరి చూసుకున్న తర్వాతే పాస్ బుక్ ముద్రణ చేయించుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. తద్వారా కూటమి ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, డీటీ కేశవి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం మూసివేత

**మోపిదేవి మార్చి 3 లక్ష్యం న్యూస్**

గ్రహణం సందర్భంగా దేవస్థానంలో ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఉదయం 6 గంటల నుంచి ఆలయ ద్వారాలు తాత్కాలికంగా మూసివేసిన వేద పండితులు ఆలయ అధికారులు గ్రహణం తరువాత రేపు ఉదయం 6 గంటలకు స్వామివారి సంప్రోక్షణ అనంతరం దర్శనం నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయి ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాద్





## పిఆర్సి విడుదల చేయండి. ఉగాది పండుగ చేసుకోమంటారా? లేక రోడ్డుమీదకు రమ్మంటారా?

## అంటూ ఉపాధ్యాయులు ప్రభుత్వంపై ఆగ్రహం

**మచిలీపట్నం మార్చి 3 లక్ష్యం న్యూస్**

పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పిఆర్సి వెంటనే విడుదల చేయాలని, నాలుగు డీఏ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరోనా కాలం నుంచి ఇప్పటివరకు మరణించిన అనేక మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు ఇప్పటికీ తగిన కారుణ్య నియామకాలపై చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో భారీ ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు.

# మంగినపూడి బీచ్‌లో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు

**మచిలీపట్నం (తాళ్లపాలెం): మార్చి 3 లక్ష్యం న్యూస్**

కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం, తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన మంగినపూడి బీచ్ హోలీ వేడుకలకు సిద్ధమైంది. రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మరియు ఎంపీ వల్లభనేని బాలసౌరి ఆదేశాల మేరకు, బీచ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఈ ఏడాది హోలీ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ముఖ్య విశేషాలు:**

- **పర్యాటక అభివృద్ధి:** మంగినపూడి బీచ్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.
- **ప్రత్యేక ఏర్పాట్లు:** పర్యాటకుల సౌకర్యార్థం తాగునీరు, రక్షణ చర్యలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
- **ప్రజా ప్రతినిధుల చొరవ:** స్థానిక పర్యాటక రంగానికి జవసత్వాలు అందించేందుకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలసౌరి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ వేడుకల ద్వారా మంగినపూడి బీచ్‌కు కొత్త కళ రానుందని, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చి రంగుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని స్థానిక నాయకులు మరియు అధికారులు కోరుతున్నారు. బీచ్ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు.

## విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీల అరెస్ట్





- అంగన్వాడీల అరెస్టులను ఖండిస్తూ అన్ని సిడిపివో కార్యాలయాల వద్ద నిరసన
- ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలి
- లేనిపక్షం లో ఉద్యమం ఉధృతం చేస్తాం

**విజయవాడ మార్చి 3 లక్ష్యం న్యూస్**

సమస్యల పరిష్కారాన్ని కోరుతూ విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను పోలీసులు అరెస్ట్ చేశారు మంగళవారం తెల్లవారుజామున అంగన్వాడీల నిరసన శిబిరానికి పోలీసులు చేరుకుని నిద్రలో ఉన్న అంగన్వాడీలను అరెస్టు చేశారు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను అరెస్టు చేయడాన్ని అంగన్వాడీలు తీవ్రంగా ఖండిస్తున్నారు గత కొన్ని రోజుల నుండి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు దశలవారీగా అంగన్వాడీలు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు ముందుగా అన్ని ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయాల వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలను చేపట్టారు పెద్ద ఎత్తున అంగన్వాడీలో నిరసన తెలుపుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో భాగంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద అంగన్వాడీ నిరసన కార్యక్రమాలను చేపట్టారు అన్ని ప్రాంతాల నుండి అంగన్వాడీలు ఆ నిరసన కార్యక్రమాల పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన కనిపించకపోవడంతో విజయవాడలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టి రిలే నిరాహార దీక్షను చేపట్టారు ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున వేలాదిమంది అంగన్వాడీలు పాల్గొన్నారు మంగళవారం తెల్లవారుజామున అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష శిబిరంలో నిద్రలో ఉన్న అంగన్వాడీలను అకస్మాత్తుగా పోలీసులు అక్కడ చేరుకుని అరెస్టు చేశారు ఈ నేపథ్యంలో కొద్దిసేపు అంగన్వాడీలు పోలీసుల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి అయినా పోలీసులు అంగన్వాడీలను అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించారు సిఐటియు ఇతర కార్మిక సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు ఉద్యమాన్ని ఉధృతంలో భాగంగా అరెస్ట్ చేసిన అంగన్వాడీలను నాయకులను విడుదల చేయాలని అన్ని ఐసిడిఎస్ కార్యాలయాలు వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను చేపట్టారు ఈ నేపథ్యంలోనే మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టగా పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

## 16 ఆర్.అండ్.బీ శాఖ రహదారుల మరమ్మత్తులకు రూ.6.45కోట్లు సాస్కి నిధులు -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### రాష్ట్ర ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు



**అవనిగడ్డ మార్చి 3 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గంలోని 16 ఆర్.అండ్.బీ రహదారుల అభివృద్ధి మరమ్మత్తులకు రూ.6.45కోట్లు సాస్కి నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.

1. చల్లపల్లి నుంచి చిట్టూర్పు ప్రధాన రహదారి మరమ్మత్తులకు రూ.కోటి పది లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.
2. చల్లపల్లి నుంచి నడకుదురు వెళ్లే ప్రధాన రహదారి 1400 మీటర్లు మరమ్మత్తులకు రూ.70లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.
3. కోడూరు మండలంలోని విశ్వనాధపల్లి రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు,
4. సాలెంపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.
5. నాగాయలంక మండలం కమ్మనమోలు ప్రధాన రహదారి మరమ్మత్తులకు రూ.55లక్షలు,
6. కమ్మనమోలు నుంచి సంగమేశ్వరం రోడ్డు మరమ్మత్తులకు రూ.40లక్షలు,
7. ఘంటసాల మండలం యండకుదురు రోడ్డు మరమ్మత్తులకు రూ.55లక్షలు,
8. అవనిగడ్డ మండలం కొత్తపేట - మాచవరం రోడ్డు మరమ్మత్తులకు రూ.40లక్షలు,
9. కోడూరు మండలం ఉల్లిపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.40లక్షలు,
10. కోడూరు మండలం దింటిమెరక రోడ్డు మరమ్మత్తులకు రూ.35లక్షలు,
11. అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు,
12. నాగాయలంక - కోడూరు రోడ్డు నుంచి పోటుమీద వెళ్లే రోడ్డు మరమ్మత్తులకు రూ.20లక్షలు మంజూరు అయినట్లు వివరించారు.
13. నాగాయలంక మండలం సొర్లగొంది-తలగడదీవి రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు,
14. మోపిదేవి మండలం నాగాయతిప్ప రోడ్డు మరమ్మత్తులకు రూ.10లక్షలు,
15. ఘంటసాల మండలం చిట్టూర్పు జోడుగూడెం నుంచి ఘంటసాల వెళ్లే రోడ్డు మరమ్మత్తులకు రూ.15లక్షలు మంజూరు అయినట్లు వివరించారు.
16. నాగాయలంక మండలం నంగేగడ్డ చోడవరం రోడ్డు మరమ్మత్తులకు రూ. 35లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివరించారు.

తమ నియోజకవర్గంలో ఆర్.అండ్.బీ రోడ్ల మరమ్మత్తులకు సాస్కి నిధులు మంజూరు చేసిన ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యసనాలకు బానిస కాకండి - డి.ఎస్.పి మెయిన్





**(చీరాల)బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్:**

దిశా ముక్త్ భారత్ అభియాన్ పై మంగళవారం స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ కమిటీ హాల్లో ఆటో డ్రైవర్లకు పోలీసు సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటూ కుటుంబాలకు దూరమవుతున్నారని, వీటి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని చీరాల డిఎస్పీ మొయిన్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నాయన్నారు. ఇంకా డిఎస్పీ మాట్లాడుతూ, వ్యసనాలకు బానిసలైన వారిని రిహాబిలిటేషన్ సెంటర్లలో చికిత్స అందించి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. రాష్ట్ర ఈగల్ చీఫ్ ఐజీ రవి కృష్ణ, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరణ చేసి స్టిక్కర్లును ఆటోలకు అంటించారు. తద్వారా ఆటోల్లో ప్రయాణించే ప్రజల్లో ఎవరికైనా కుటుంబ సభ్యులు డ్రగ్స్ లేదా గంజాయి వ్యసనాలకు గురై ఉంటే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. గంజాయి విక్రయాలు, మాదకద్రవ్యాల సరఫరా జరుగుతున్న ప్రదేశాలపై సమాచారం ఇచ్చినవారి గోప్యతను కాపాడుతూ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ సుబ్బారావు, ఎస్సైలు రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో మంత్రి స్వామి బిజీ... బిజీ



**కొండేపి ఫిబ్రవరి 3 లక్ష్యం న్యూస్:**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి కొండేపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరు మండలంలోని పలు కార్యక్రమంలో బిజీ బిజీగా పాల్గొన్నారు. ముందుగా టంగుటూరు మండలం ఆలకూరపాడులో నార్నే కోటేశ్వరరావు కుమారుని వివాహం సందర్భంగా వారి నివాసంలో కలసి వరుడు కి శుభాకాంక్షలు తెలిపారు. మరో కార్యక్రమంలో మండల పరిధిలోని ఆలకూరపాడులో ఇటీవల చనిపోయిన టిడిపి నాయకులు దివి కోటయ్య కుటుంబ సభ్యుల్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే టంగుటూరులో సిసి రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలో ఎటువంటి రాజీ పడకుండా పూర్తి చేయాలని అన్నారు. ఆయా కార్యక్రమాలలో ఆ ప్రాంత నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి నాంచారమ్మ సేవలో కనపర్తి..!



**అవనిగడ్డ మార్చి 3 లక్ష్యం న్యూస్**

విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ జాతర మహోత్సవ సందర్భంగా మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తోట సూర్య వెంకట నరసింహారావు, ఈవో టీవీవి మోహన్ రావు కనపర్తిని ఆత్మీయంగా సత్కరించి అమ్మవారి జ్ఞాపకను అందించారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్న సమాధాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, విశ్వనాథపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు తోట సాంబశివరావు, బొలిశెట్టి విట్టల్ రావు, నీటి సంఘ అధ్యక్షులు అప్పికట్ల రవీంద్ర, టిడిపి నాయకులు బండే రాఘవ, పరుచూరి దుర్గాప్రసాద్, పిల్లి మల్లికార్జునరావు, బడే పిచ్చయ్య, కాగిత ప్రసాద్ , కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న యువకులు



**చల్లపల్లి మార్చి 3 లక్ష్యం న్యూస్**

సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు స్పందించే గుణమే అసలైన మానవత్వం. ఆ మానవత్వాన్ని చాటుతూ చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామానికి చెందిన యువకులు నాగబాబు, అన్వేష్, మరియు సంజయ్ రక్తదాన రంగంలో ఆదర్శంగా నిలిచారు. విజయవాడలోని ఆయుష్ హాస్పిటల్‌లో హార్ట్ సర్జరీ కోసం ఒక రోగికి అత్యవసరంగా రక్తం అవసరమని తెలుసుకున్న వెంటనే, ఈ యువకులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఒకే గ్రామానికి చెందిన వీరు ముగ్గురు కలిసి వెళ్లి రక్తదానం చేసి, ఒక ప్రాణాన్ని నిలబెట్టడంలో తమ వంతు సామాజిక బాధ్యతను అత్యంత స్ఫూర్తిదాయకంగా నెరవేర్చారు. నేటి కాలంలో యువత విలాసాలకు ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో, ఈ యువకులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగి కోసం ఇలా ఏకతాటిపైకి వచ్చి రక్తదానం చేయడం నిజంగా అభినందనీయం. "రక్తదానం జీవనదానం - మీ రక్తపు చుక్క మరొకరి జీవితంలో వెలుగు నింపుతుంది". వీరి స్ఫూర్తితో మరికొంత మంది యువకులు రక్తదానం వైపు అడుగులు వేయాలని ఆశిద్దాం.

## పంచకర్ల రమేష్ బాబు దిశానిర్దేశం ఉరిటి లక్కీ గోవింద్ నాయకత్వం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పెందుర్తి, మార్చి 3 : (లక్ష్యం ప్రతినిధి)**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై, అలాగే పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలు, మార్గదర్శకత్వంలో పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్కీ గోవింద్ ఆధ్వర్యంలో పురుషోత్తపురంలో జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన సీనియర్ నాయకుడు మధునూరి సుధాకర్ రాజు హాజరై తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు. జనసేన సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికీ పార్టీ భావజాలాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీర రాజు, దాకారపు ఈశ్వరరావు, జోగా ఏర్ని రాజు, ఉరిటి శ్రీను, మోహన్, భాస్కర్, ఉరిటి అప్పలరాజు, చెల్లారావు, శేఖర్, హర్షవర్ధన్, ప్రకాష్, రాంబాబు, దాకారపు శ్రీను, బంగార్రాజు, విజయ్, శ్యామ్, రాము, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున జనసైనికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మోపిదేవి పిఎసిఎస్ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం నగదు సాయం.



**మోపిదేవి మార్చి 3 లక్ష్యం న్యూస్**

మోపిదేవి పిఎసిఎస్ లో సభ్యత్వం ఉన్న మృతురాలు మట్టి ఖర్చుల నిమిత్తం నగదు సాయం అందజేశారు. మోపిదేవి గ్రామానికి చెందిన గొరిపర్తి శివమ్మ (60).మార్చి రెండవ తారీకు సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మోపిదేవి పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు మంగళవారం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి మోపిదేవి సొసైటీలో సభ్యత్వం ఉన్నందున మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు మృతురాలు భర్త గొరిపర్తి వెంకటరామయ్యకు అందజేశారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ ఉప్పాల రమేష్ బాబు మోపిదేవి వెంకటేశ్వరరావు డైరెక్టర్లు కారుమూరి ప్రసాద్ మరియు కొలుసు శ్రీనివాసరావు. అలాగే గ్రామస్తులు గోరీపర్తి జగన్మోహన్రావు గొరిపర్తి శ్రీనివాసరావు బట్టు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో రోడ్లకు మహర్దశ

**- గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతల మయమైన రోడ్లు .**

**- పెదన నియోజకవర్గం బంటుమిల్లి నుండి గుడివాడ రోడ్డు నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**



**పెడన మార్చ్ 3 లక్ష్యం న్యూస్**

ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రోడ్లకు పూర్వ వైభవం తెచ్చేలా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుట్టారని. వేలకోట్ల నిధులతో గుంతలు పూడ్చడం, మరమ్మత్తులతో పాటు నూతన రోడ్ల నిర్మాణం. "నాడు" గుంతల మయమైన రోడ్లు "నేడు" సుందరంగా చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు.

## టమాట ధర ఢమాల్! కిలో ధర 4 రూపాయలే..!



ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన పంట చేతికి వచ్చే సరికి రైతన్నల ఆశలు అడియాసలయ్యాయి. ఒకప్పుడు కిలో వంద రూపాయల ధర పలికిన టమాట, నేడు కేవలం రూ. 4కే పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కనీసం కోత ఖర్చులకు కూడా డబ్బు రాక, పండించిన పంటను పొలాల్లోనే వదిలేసి, తిరిగి నాగలితో దున్నేయాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని గజ్వేల్, ములుగు, హుస్నాబాద్, దుబ్బాక, సిద్దిపేట, చేర్యాల వ్యవసాయ డివిజిన్ పరిధిలోని మండలాల్లో ఈ రబీలో 1466 మంది రైతులు 893 ఎకరాల్లో టమాట పంట సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఎక్కువ విస్తీర్ణంలో వర్గల్ మండలంలో 255 ఎకరాలు, ములుగు(Mulugu) మండలంలో 257 ఎకరాలు, గజ్వేల్ మండలంలో 70 ఎకరాలు, నంగునూరు మండలంలో 63 ఎకరాలు, చిన్నకోడూరు మండలంలో 53.22 ఎకరాలు, మర్కూక్ మండలంలో 29.02 ఎకరాలు, సిద్దిపేట రూరల్ మండలంలో 26.04 ఎకరాలు, కొండపాక మండలంలో 24.06 ఎకరాలు, చేర్యాల మండలంలో 15.27 ఎకరాలు.

రాయపోల్ మండలంలో 15.28 ఎకరాలు, దౌల్తాబాద్ మండలంలో 15.11 ఎకరాలు, మిరుదొడ్డి మండలంలో 14.10 ఎకరాలు, జగదేవ్‌పూర్ మండలంలో 11.36 ఎకరాలల్లో పంట సాగుచేశారు. పంట సాగుకోసం రైతులు ఎకరాకు 70 నుంచి 80 వేల వరకు అందినకాడల్లా అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. కానీ పంట చేతికందే సమయంలో మార్కెట్‌లో ధరలేక పోవడంతో పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కిలోల టమాట బాక్స్‌కు మార్కెట్‌లో ధర రూ.100 చొప్పున పలుకుతుంది. గతంలో అదే బాక్స్‌కు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు ధర వచ్చేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట తెంపి అమ్మితే కూలీలకు సరిపడా డబ్బు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెంపిన పంటను మార్కెట్‌కు తరలించలేక పంటను చేలల్లోనే పారబోసి కలియదున్నుతున్నారు.

**పెట్టుబడి కూడా రావడం లేదు**

నీటిఎద్దడి ఉంటుందనే ఎకరా పొలంలో టమాట పంట సాగుచేశాను. పంట పెట్టుబడి కోసం విత్తనాలు, ఎరువులు, మందులతో కలిపి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టా. పంట చేతికందిన సమయంలో మార్కెట్‌లో కిలో ధర 4 రూపాయలు ఉండటంతో పంట తెంపిన కూలీ డబ్బు రావడం లేదు. పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు..

## మాచర్ల133 కేవీ సబ్‌స్టేషన్‌లో పేలుడు

**- రూ.30 లక్షల ఆస్తి నష్టం**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**



విద్యుత్ సబ్‌స్టేషన్లో ఎగిసిపడుతున్న మంటలు

పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న 133 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం రాత్రి భారీ పేలుడు సంభవించింది. రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఒక కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడంతో, దాని పక్కనే ఉన్న మరో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో సుమారు రూ.30 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు. పేలుడు సమయంలో పెద్ద శబ్దం వినిపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కిలో మీటర్ వరకు పేలుడు శబ్దానికి ఇంటి తలుపులు, కిటికీలు అదిరాయి. ఘటన అనంతరం విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. తెల్లవారుజాము మూడు గంటల వరకు పట్టణం, పరిసర ప్రాంతాలు చీకటిలో మగ్గాయి. అనంతరం అధికారులు తక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ప్రత్యేకంగా రెంటచింతల మండలం వైపు వెళ్లే లైన్లకు అనుసంధానమైన ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం గుంటూరు నుండి ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్లు తెప్పించారు. మధ్యాహ్నం నాటికి వాటిని అమర్చే పనులు పూర్తిచేసి, ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేలుడు కారణాలపై సాంకేతిక బృందం విచారణ చేపట్టింది. ఓవర్‌లోడ్ లేదా సాంకేతిక లోపం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు.

## అరెస్టు చేసిన అంగన్వాడీ యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేయాలి

**అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన అంగన్వాడీలు**



మాచర్లలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

అరెస్టు చేసిన అంగన్వాడీ యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి మాచర్ల అంగన్వాడి యూనియన్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలియజేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ అరకొర వేతనాలతో మాతా శిశు సంక్షేమ శాఖలో అంగన్వాడీ టీచర్లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని ఎన్నో మార్లు డిమాండ్ చేశామని, ప్రభుత్వం మా మొర ఆలకించకపోవడంతో చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లడం జరిగిందన్నారు. చర్చలు సఫలం కాకపోవడంతో మా నాయకులను సోమవారం రాత్రి అన్యాయమని దుర్మార్గమైన చర్య అన్నారు. అంగన్వాడి నాయకులు వెంటనే విడుదల చేయాలని, 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని, ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడీ సమస్యల పరిష్కరించాలని యూనియన్ నాయకుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నేతలు ఉష, జయలక్ష్మీ, సైదమ్మ, ఎం.పద్మావతి, కె. పద్మ, శ్రీదేవి, కెవి. రుక్మిణి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలను పరామర్శించిన కనపర్తి శ్రీనివాసరావు

**చల్లపల్లి మార్చి 3 లక్ష్యం న్యూస్**





తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మంగళవారం అవనిగడ్డ,చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో పర్యటించి పలువురు పార్టీ నాయకులను, కార్యకర్తలను పరామర్శించారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ టీడీపీ అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు వారి నివాసానికి వెళ్లి, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్ను గాంధీ కుమారుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి నివాసానికి వెళ్లిన శ్రీనివాసరావు.. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, ధైర్యం చెప్పారు.ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ మనవడు అనారోగ్యంతో మంచానికే పరిమితమైన విషయాన్ని తెలుసుకుని, ఆ చిన్నారిని పరామర్శించారు.ఈ పరామర్శలలో ఆయన వెంట దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యుడు మాలెంపాటి శ్రీనివాసరావు తెలుగు యువత నాయకులు మోర్ల శివ,మేడికొండ విజయ్,పాటిబండ్ల నరేష్,సుంకర వీరయ్య చౌదరి,ప్రవీణ్,సుబ్రహ్మణ్యం,మణీ తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు నిరసన ధర్నా

**మొవ్వ'మార్చి 3 లక్ష్యం న్యూస్**



ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కనీస వేతనాల పెంపు, గ్రాడ్యుటి, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తదితర సమస్యలపై ఓటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం కోసం విజయవాడ ధర్నా చౌక్ లో సోమవారం అంగన్వాడీ సిబ్బంది నిర్వహించిన మహా ధర్నాలో భాగంగా తెల్లవారుజామున సిబ్బందిని అరెస్ట్ చేయటంతో అరెస్టులకు నిరసనగా యూనియన్ పిలుపుమేరకు మంగళవారం మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రాష్ట్ర నాయకుల అక్రమ అరెస్టు నిరసనగా మొవ్వ తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్రంలో రాష్ట్రంలో ఇది ప్రదేశాలలో వివిధ ప్రదేశాలలో అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయడంతో నిరసన కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ వర్కర్స్ యూనియన్ మరియు ఆటో వర్కర్స్ యూనియన్. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్. వ్యవసాయ కార్మిక సంఘం. కల్లుగీత సంఘం.కౌలు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు డి రాజారత్నం, నాయకులు గంగాభవాని, సునీత, కనకదుర్గ, లక్ష్మి, జి పద్మజ, కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు. కౌలు రైతు సంఘం మండల నాయకులు బొల్లా సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి కరీముల్లా, తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు.

## ఆరోగ్యవంతమైన మహిళతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**- ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ**




















**మచిలీపట్నం మార్చి 3 లక్ష్యం న్యూస్**

మహిళల భద్రతే ప్రాధాన్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల లో భాగంగా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మచిలీపట్నం పోలీస్ యూనిట్ హాస్పిటల్ నందు మహిళా పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాలపై మెడికల్ క్యాంపు శిబిరాన్ని అదనపు ఎస్పీ (AR) శ్రీ బి.సత్యనారాయణ గారు ప్రారంభించారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని దానికి ముందుగా ఈ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వారికున్న ఆరోగ్య సమస్యలను పరిశీలించేందుకు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ఈ మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ గారు అన్నారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ... మహిళా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని, నిరంతర ఆరోగ్య పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

విధులకు ఎంత ప్రాధాన్యతిస్తామో అలాగే మన ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక దృష్టి కేటాయించాలని వ్యాయామం చేస్తూ, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.

శిబిరంలో పోలీస్ యూనిట్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది మహిళా సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, పోషకాహారం మరియు సాధారణ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. రమేష్ బాబు గారు,సిబ్బంది పాల్గొన్నారు .

## సమస్యలు పరిష్కరింలేక ధర్నా చౌక్ లో టెంట్ తొలగించారు

**టియుసిఐ ఖండన**

**విజయవాడ,మార్చి-3, లక్ష్యం న్యూస్ :**

గత కొన్నేళ్లుగా అంగన్వాడీల జీతాలు పెంచాలని, వారి సంస్థ అంగీకృత సమస్యలను పరిష్కారించాలని కోరుతూ గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున విజయవాడ ధర్నా చౌక్ లో అంగన్వాడీలు శాంతియుతంగా ఆందోళన చేపడితే వారి టెంట్ లను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సహాయంతో పీకేయడాన్ని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గ్రామాల నుంచి బయలుదేరి ధర్నా చౌక్ కు విచ్చేయుచున్న పలువురు అంగన్వాడీలను అక్రమంగా పోలీసులచే ప్రభుత్వం అరెస్టులు చేయటాన్ని ఖండించారు. ఆ సంస్థ నాయకురాలు రోజారాణీ, వెంకటసుబ్బమ్మల చేతులను ఇరుగొట్టాన్ని తప్పుపట్టారు. సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం ఇలాంఇ చర్యలను పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత అణచివేస్తే అంగన్వాడీలు మరింతగా ప్రభుత్వంపై తలపడతారని చరిత్ర రుజువు చేసిందన్నారు. గతంలో అంగన్వాడీలతో పెట్టుకున్నా ముఖ్యమంత్రులు కాల గర్భంలో కలిసిపోయినట్లే, ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా రాబోయే రోజుల్లో కాలగర్భంలో కలవక తప్పదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరించాలని టియుసిఐ డిమాండ్ చేస్తుంది. లేదంటే జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించకతప్పదన్నారు. అంగన్వాడీల ఉద్యమం ఆగేది కాదని, ఆపేది కాదని ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు రుజువు చేశాయన్నారు.

# డబుల్ కష్టాలు

నల్గొండ, మార్చి 3, లక్ష్యం న్యూస్:
ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు ఏ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలను అందజేస్తుంది. దానిలో భాగంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు కట్టించి అందజేసింది. ఇంతవరకు బానే ఉన్నా వాటి నిర్మాణంలో నాణ్యతతో కూడిన పనులు చేయకపోవడం, అక్కడ సరైన వసతులు కల్పించకపోవడంతో లబ్ధిదారులు అనేక చోట్ల అవస్థలు పడుతూనే ఉన్నారు. ఇదే విధానం మండలంలోని విభళ్ళ పురం, అప్పన్నగూడెం గ్రామాల్లోనూ కొనసాగుతోంది. 2020లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. ఇండ్లు పూర్తయి రెండు సంవత్సరాలైనా అర్హులైన పేదలకు పంపిణీ చేయాలేదు. దీంతో సిపిఎం ఆధ్వర్యంలో 2023లో ధర్నా నిర్వహించగా అప్పుడు అర్హులను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేశారు. కాంట్రాక్టర్ నాణ్యతలేని సిమెంటుతో కట్టడంతో ఆ ఇండ్లు ఇప్పుడు శిధిలావస్థకు చేరాయి.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చిన సంతోషం లేకుండా కారు చీకట్లో మగ్గుతున్న కాలనీ వాసుల దుస్థితి కి నిదర్శనం మండల కేంద్రంతో పాటు విభళ్ళ పురం, అప్పన్నగూడెం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ఇచ్చిన ఇండ్లు ఆర్భాటంగా ప్రారంభించి చేతులు దులుపుకొన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస సౌకర్యాలైన కరెంట్, త్రాగునీటి సౌకర్యం , సి సి రోడ్లు లేక వచ్చిపోయే వర్షాలతో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి బురదతో కంపు కొడుతున్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. అలాగే ఈగలు, దోమలు, స్త్వైరవిహారం చేస్తున్నాయని, కారుచీకట్లో పాములు, తేళ్ళ బెడదతో సతమతం అవుతున్నామని లబ్ధిదారులు ఇప్పటికే పలుసార్లు మండల అధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు పిర్యాదు చేసిన పలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు.కనీసం గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా చెత్త సేకరణకు రావడం లేదని దీంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకపోయి కంపు కొడుతున్నదని డబుల్ బెడ్ రూమ్ గృహ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు డబుల్ బెడ్ రూమ్ నివాసులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని అన్ని వసతులు కల్పించి అవస్థలు లేకుండా చూడాలని కోరుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి త్రాగునీరు, విద్యుత్తు, సైడ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు వసతులను కల్పించకుండా వదిలేసిసింధీ. అప్పటి నుండి ఇప్పటి వరకు సమస్యలు మాత్రం తేలడం లేదు. డబల్ బెడ్ రూమ్ గృహనివాసులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని ఈ ప్రభుత్వమైనా వసతులను కల్పించాలి.

# కూల్చివేతలపై తీవ్రమవుతున్న విమర్శలు

నల్గొండ, మార్చి 3, లక్ష్యం న్యూస్:
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రస్తుతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి ఉన్నత లక్ష్యాలతో మొదలైన ఈ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ప్రతిపక్షాల వ్యూహాల వల్ల ప్రభుత్వానికి ప్రతికూలంగా మారుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తొలుత హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రశంసలు పొందింది. అయితే, ఆ తర్వాత పలు విమర్శలు ఎదుర్కొంది. తాజాగా ఖమ్మం జిల్లాలో ఆక్రమణల తొలగింపు, ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం చేపడతారని ప్రచారం జరుగుతున్న కూల్చివేతలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ఆక్రమణలు తొలగించడం చట్టబద్ధమే అయినప్పటికీ, బాధితుల ఆవేదనను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నాయి. పేదల ఇళ్లను కూల్చుతున్నారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లడం కాంగ్రెస్ వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది.ఏ ప్రభుత్వానికైనా ఆక్రమణల తొలగింపు అనేది కత్తిమీద సాము వంటిది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా, మానవీయ కోణాన్ని విస్మరించడం వల్ల సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగితే, అది దీర్ఘకాలంలో ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుంది. ఖమ్మంలోనూ, హైదరాబాద్ మూసీ తీరంలోనూ బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి ప్రతిపక్ష నేతలు అండగా నిలవడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా ఉంది. అంటే, ప్రభుత్వం చేస్తున్న పని కంటే దానిపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారమే ఎక్కువగా వినిపిస్తోంది. ప్రభుత్వం తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో వెనుకబడిందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. కూల్చివేతలకు ముందే పునరావాస ప్యాకేజీలను ప్రకటించి, ప్రజలతో మమేకమై ఉంటే ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదు. కానీ, యంత్రాలతో నేరుగా రంగంలోకి దిగడం వల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వం అస్త్రాలను అందించినట్లయింది. ప్రభుత్వ యంత్రాంగం , రాజకీయ విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తారు, కానీ రాజకీయ నేతలు ప్రజల నాడిని పట్టుకోవాలి. మూసీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం కంటే, కూల్చివేతల వార్తలే ఎక్కువగా హైలైట్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే. ముందుముందు కీలక ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకోవాలి. కేవలం కూల్చివేతలు అనే ముద్ర పడకుండా, పునర్నిర్మాణం, సుందరీకరణ అనే సానుకూల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా మెరుగైన పరిహారం ఇచ్చి, వారిని ఒప్పించిన తర్వాతే చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. లేనిపక్షంలో, ఈ కూల్చివేతల వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ రాజకీయ మూల్యాన్ని మిగిల్చే ప్రమాదం ఉంది.

# తమ్మినేనిపై వేటు

హైదరాబాద్, మార్చి 3, లక్ష్యం న్యూస్:
తెలంగాణకు చెందిన సీపీఎం సీనియర్ నేత, పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంపై ఆ పార్టీ కేంద్ర కమిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఆయన్ను అభిశంసిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 2024లో జరిగిన రాష్ట్ర పార్టీ నూతన కార్యదర్శి ఎన్నికల సమయంలో ఆయన అనుసరించిన తప్పుడు రాజకీయ వైఖరి, పార్టీ నిబంధనల ఉల్లంఘనలే ఈ చర్యకు కారణంగా పేర్కొంది.రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యయుత చర్చకు బదులుగా లాబీయింగ్, ప్రలోభాలు, అస్తిత్వవాద రాజకీయాలు నడిచాయని కేంద్ర కమిటీ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ పరిణామాలతో పార్టీ రాష్ట్ర కమిటీ నిట్టనిలువునా చీలిపోయిందని, మొత్తం ఆందోళనకర స్థాయికి చేరిందని తన నివేదికలో స్పష్టం చేసింది. పార్టీలో ఐక్యతను నెలకొల్పేందుకు పొలిట్‌బ్యూరో సభ్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, తమ్మినేని సహా నాయకత్వంలోని ఒక వర్గం వెనక్కి తగ్గడానికి నిరాకరించిందని తెలిపింది.సీనియర్ నాయకులే తెరవెనుక మంత్రాంగాలు, ప్రచారాలు చేయడం పార్టీ సంప్రదాయాలకు పూర్తి విరుద్ధమని కేంద్ర కమిటీ దుయ్యబట్టింది. ఈ పరిణామాలపై తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్‌బాబు, ప్రసాద్‌ల నుంచి వివరణ కోరినట్లు వెల్లడించింది. అయితే, వారు సమర్పించిన వివరణలు అసమగ్రంగా ఉండటంతో పాటు వాటిలో ఆత్మవిమర్శ లోపించిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ముగ్గురినీ అభిశంసిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ చర్యతో తెలంగాణ సీపీఎంలో నెలకొన్న అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి.

# కల్వకుంట్ల కుటుంబంలోనూ పెను తుపాను

హైదరాబాద్, మార్చి 3, లక్ష్యం న్యూస్:
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సుదీర్ఘ కాలం సాగిన ఉత్కంఠకు రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో తెరపడింది. మాజీ ఎమ్మెల్సీ కవితకు ఈ కేసులో క్లీన్ చిట్ లభించడం బీఆర్ఎస్ శ్రేణులకు పెద్ద ఊరటనిచ్చినప్పటికీ, ఈ తీర్పు అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు పార్టీలోనూ, కల్వకుంట్ల కుటుంబంలోనూ పెను తుపానును సృష్టించాయి. ముఖ్యంగా కేటీఆర్ చేసిన ఒక ట్వీట్, దానికి కవిత ఇచ్చిన కౌంటర్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.కోర్టు తీర్పు వెలువడిన వెంటనే కేటీఆర్ స్పందించారు. ఈ కేసు కేవలం రాజకీయ కక్ష సాధింపు అని కొట్టిపారేశారు. అయితే, తన విశ్లేషణలో ఆయన ఒక కీలక వ్యాఖ్య చేశారు. “ఢిల్లీ లిక్కర్ స్కామ్ అనే కల్పిత గాథ వల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా బలి అయింది అని పేర్కొన్నారు. కవితకు న్యాయం జరిగిందని చెబుతూనే, ఈ కేసు వల్లే పార్టీ ఓడిపోయిందనే అర్థం వచ్చేలా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.కేటీఆర్ చేసిన విశ్లేషణపై కవిత తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ ఓటమిని తన ఖాతాలో వేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. “బీఆర్ఎస్ ఓటమికి నీ అహంకారమే కారణం, నాపై తప్పుడు ప్రచారాలు ఆపాలి” అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు.తాను జైలులో ఉన్న సమయంలో పార్టీ గానీ, అగ్ర నాయకత్వం గానీ కనీసం ఒక ప్రెస్ మీట్ పెట్టి కూడా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు తన వ్యక్తిగత లాభం కోసం జరిగింది కాదని, పార్టీ ప్రయోజనాల కోసం పోరాడుతుంటే తనను ఒంటరిని చేశారని ఆమె ఆరోపించారు. నిరుద్యోగం, హామీల అమలులో వైఫల్యం వంటి కారణాల వల్ల పార్టీ ఓడిపోతే, ఇప్పుడు ఆ నెపాన్ని తనపైకి నెట్టడం సరికాదని ఆమె స్పష్టం చేశారు.ఈ వివాదం కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య చిన్నపాటి ఘర్షణ మాత్రమే కాదు, దీని వెనుక లోతైన రాజకీయ కోణాలు ఉన్నాయి. కేసు గెలిచిన తర్వాత కవిత తన రాజకీయ ఇమేజ్‌ను తిరిగి పుంజుకోవాలని చూస్తున్నారు. కానీ కేటీఆర్ వ్యాఖ్యలు ఆమెను పార్టీకి నష్టం కలిగించిన వ్యక్తిగా చిత్రించేలా ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. కవిత త్వరలో సొంతంగా రాజకీయ అడుగులు వేయబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆమె తనపై ఉన్న లిక్కర్ స్కామ్ ముద్రను కోర్టు ద్వారా చెరిపేసుకున్న తరుణంలో, సొంత అన్నయ్యే దాన్ని పార్టీ ఓటమికి కారణంగా చూపడం ఆమెకు మింగుడుపడటం లేదు.లిక్కర్ స్కామ్ కేసులో న్యాయపరంగా కవిత విజయం సాధించినా, రాజకీయంగా మాత్రం కుటుంబంలో చిచ్చు రేపింది. కేటీఆర్ అహంకారం వల్ల ఓడిపోయామని కవిత, కవిత కేసు వల్లే పార్టీ దెబ్బతిందని కేటీఆర్ పరోక్షంగా వాదించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి ఢిల్లీ లిక్కర్ స్కాంలో క్లీన్ చిట్ వచ్చిన తర్వాత కూడా అన్నాచెల్లెళ్లు ఇలా బహిరంగంగా విమర్శించుకోవడం ఆసక్తి రేపుతోంది.

# బీసీ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

**- ఉద్యోగుల ఐక్యతే సమాజ అభివృద్ధికి పునాది**
**- నిబద్ధత, సేవాభావంతో పనిచేసి యువతకు ఆదర్శంగా నిలవండి**
**- ఏపీ యాదవ ఎంప్లాయిస్ సొసైటీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు పిలుపు**
**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పల్లా శ్రీనివాస్ రావు**






**అమరావతిలక్ష్యం న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (ర్జి.నెం. ్జూ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఈ రోజు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించబడింది. అమరావతిలో ఏపీ యాదవ ఎంప్లాయిస్ సొసైటీకి నూతన భవన నిర్మాణం కోసం 30 సెంట్లు భూమి కేటాయించాలంటూ పల్లా శ్రీనివాస్ రావుకు సొసైటీ ప్రతినిధులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... ఉద్యోగులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఉద్యోగ స్థాయిలో మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను కూడా సమానంగా నిర్వర్తించడం ప్రతి ఉద్యోగి కర్తవ్యమని అన్నారు. సమాజ సమగ్రాభివృద్ధి కోసం ఐక్యత, క్రమశిక్షణ, పరస్పర సహకారం అత్యంత అవసరమని సూచించారు. యువతకు మార్గనిర్దేశనం చేస్తూ విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవల్లో ఉన్న యాదవ ఉద్యోగులు పారదర్శకత, నిజాయితీ, సేవాభావంతో పనిచేస్తే సమాజానికి గౌరవం పెరుగుతుందని తెలిపారు. సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ప్రతిభా పురస్కారాలు నిర్వహించడం ద్వారా కొత్త తరం ఉద్యోగులను ప్రోత్సహించాలని సూచించారు. బీసీల అభ్యున్నత, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ౘ్ఞూ ఫౌండర్ & రాష్ట్ర అధ్యక్షులు దామినబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి కావేటి రమేష్ యాదవ్, సెక్రటేరియట్ ఎంప్లాయిస్ పెద్దలు డా.అప్పారావు, రాఘవరావు, వివిధ శాఖల ఉద్యోగులు షణ్ముఖ రావు, భాస్కర్, రజనీకాంత్, లక్ష్మణ కుమార్, రమేశ్, రామకృష్ణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారునిలు.




**మైలవరం మార్చి 3: (లక్ష్యం ప్రతినిధి (జే ప్రకాష్ )**
జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారినులు, ఎం మ్ శ్రీలక్ష్మి (69 కేజీల విభాగం), ఆశ్రితకీర్తి (ఎన్టీఆర్ జిల్లా్గ.ల్లా పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ వరి మల్లేశ్వరరావు మరియు పవర్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ బుడిపుటి వెంకట్రావు. మరియు జిమ్ క్రీడాకారులు.ఈ నెల 08- 03-2026 చండీఘర్ రాష్ట్రంలో జరిగే సర్వీస్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, విజయవాడ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి ఎంపికైన శ్రీ లక్ష్మి గారు జాతీయస్థాయిలో చండీగర్లో జరిగే పోటీలకు వెళ్తున్న క్రమంలో వారికి సన్మానం చేయడం జరిగింది. మరియు డిసెంబర్ లో గుడివాడలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మెడల్ సాధించి,ఈ నెల సబ్ జూనియర్ విభాగంలో కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరులోని జరిగే సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళుతున్న ఆశ్రితా కీర్తి ని కూడా అభినందించి సన్మానం చేయడం జరిగింది,ఈ క్రీడాకారిణులను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంటా వెంకటేశ్వర్లు , మరియు , సెక్రటరీ సకల సూర్యనారాయ , ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ వైస్ చైర్మన్ నాగు బండి విశ్వేశ్వరరావు, కోచ్ వెంకట్రావుని క్రీడాకరుణులను అభినందించారు.

## మాచర్ల తాలూకా ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు



నూతన జాయింట్ యాక్షన్ కమిటి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల పట్టణంలోని పెన్షనర్ల భవనంలో మంగళవారం జగిరిన తాలూకా స్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో నూతన సంయుక్త కార్యాచరణ సమితి (జాయింట్ యాక్షన్ కమిటీ)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపిఎన్‌జీవో అధ్యక్షులు ఖాసీం అధ్యక్షతన జరిగిన నూతన కమిటి ఎన్నిక జరిగింది. కమిటి చైర్మన్‌గా ఎస్‌కే.ఎం.పీ. ఖాసీం, కో చైర్మన్లుగా టి. రాజశేఖర్, రవి కుమార్, బి. సోమయ్య, వైస్‌చైర్మన్లుగా కె. పోతురాజు, ఆర్. శ్రీనివాసరావు, ఎం.వి.కె. చారి, కార్యదర్శిగా పీ. రామారావు, సహ కార్యదర్శులుగా బోస్, కె. వెంకట్, లక్ష్మీనారాయణ, ఎ. చంద్రయ్య, రమేష్, వి. బాలునాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. వెంకటేశ్వరావు, కోశాధికారిగా టి. నాగేశ్వరావు, అదనంగా మరో పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాక్ చైర్మన్ ఖాసీం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే వేతన సవరణ సంఘాన్ని నియమించి 30 శాతం మధ్యంతర ఉపశమనాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పలువురు నాయకులు ప్రసంగించి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.


## ఏపీఎసఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు




ఎస్‌కెబీఆర్ కళాశాల

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
రాష్ట్ర యువతకు ఉపాధి దిశగా ముందడుగు వేయేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎసఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా కోచింగ్ అందించి, ఉపాధి అవకాశాల దిశగా మార్గనిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉందన్నారు. ఈ శిక్షణలో కంప్యూటర్ ప్రాథమికాలు, ఎంఎస్ ఆఫీస్ (వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్), టైపింగ్ పరీక్షా శిక్షణ, ఇంటర్వ్యూ తుది దశలకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఈమెయిల్ , గూగుల్ సాధనాలు (గూగుల్ ఫార్మ్, గూగుల్ షీట్స్), ఆధునిక కృత్రిమ మేధస్సు వినియోగం, ఇంటర్నెట్ వినియోగ విధానం, ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసే ప్రక్రియలు వంటి అంశాలు బోధించనున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో మరియు ప్లేస్‌మెంట్‌లలో విజయాన్ని అందుకోవచ్చని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణకు 16 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కిరణ్ నాయక్‌ను 7842747682 నంబరుకు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని కోరారు.

## నేరం నియంత్రణకు సీసీ కెమెరాలు అమర్చ్నున్న సిఐ సాంబశివరావు



**తెనాలి మార్చి 3 ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో )**
తెనాలి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, నేరాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది, దీనిని దృష్టిలో ఉంచుకొని, మూడో పట్టణ సీఐఎస్ సాంబశివరావు మంగళవారం స్థానిక భాను టీ స్టాల్ డొంక రోడ్డు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సిఐ కి స్థానికులు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల నుండి గన్నవరం వైపు ద్విచక్ర వాహనంపై వెళు న్న వ్యక్తి మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి ద్విచక్రవానం పై కంభంపాడు దాటి గన్నవరం వైపు వెళ్తుండగా రహదారిపై అకస్మాత్తుగా గేదెలు రావడంతో వాహనం నియంత్రణ తప్పి స్కిడ్ అయింది. దీంతో కిందపడిపోయి తీవ్రంగా గాయపడిననట్లు సమచారం. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రామకృష్ణారెడ్డిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. అయితే గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



# ఫీజుల నియంత్రణకు కసరత్తు..

**హైదరాబాద్, మార్చి 3, లక్ష్యం న్యూస్:**

ప్రస్తుత కాలంలో పిల్లల స్కూల్ ఫీజులు తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిపోతున్నాయి. నర్సరీ, ఎల్‌కేజీలకే లక్షలకు లక్షలు డొనేషన్లు, ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ప్రైవేట్ స్కూళ్లలో తమ పిల్లలను చదివించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపై చర్యలు చేపట్టింది. ఈ మేరకు స్కూళ్ల పరిస్థితి.. అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ అందున్న విద్యాబోధన తదితర అంశాలను, ఆ పాఠశాలకు సంబంధించి గత రికార్డులను బేరీజు వేసుకొని ఫీజులను నిర్ణయించేందుకు సర్కార్ సిద్ధమైంది.తెలంగాణ వ్యాప్తంగా 11వేల ప్రైవేట్ స్కూళ్లు ఉన్నాయి. మరో నెల రోజుల్లో 2025-26 విద్యా సంవత్సరం ముగియనుంది. వచ్చే విద్యా సంవత్సరంకు సంబంధించి పలు పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభంకానున్నాయి. అయితే, కొన్ని పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచే ఆనవాయితీకి బ్రేక్ వేస్తూ.. శాస్త్రీయంగా ఫీజులను నిర్ణయించే ప్రక్రియను స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు వేగవంతం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజులు, గత మూడేళ్ల ఆదాయ, వ్యయాల వివరాలను సేకరించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు.ప్రతి రెండేళ్లకోసారి 8శాతం మాత్రమే ఫీజు పెంచుకునేలా ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన విధివిధానాలపై కసరత్తు ముమ్మరమైంది. ఎంఈవోలు, డీఈవోల ద్వారా ఏ స్కూళ్లో ఎంత ఫీజు ఉంది..? ఏఏ క్లాసులకు ఎంతెంత తీసుకుంటున్నారు..? అనే వివరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. ప్రైవేటు స్కూళ్లలో దేని ఆధారంగా బేస్ ఫీజులను నిర్ణయించాలనేదానిపై అధికారులు కసరత్తు చేశారు.ఆయా స్కూళ్ల నిర్వహణ ఖర్చుల ఆధారంగానే స్కూళ్ల ఫీజులు ఉండాలని విద్యాశాఖ భావిస్తోంది. దీనికోసం గత మూడేళ్ల ఆడిట్ రిపోర్టులు, టీచర్ల జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులను పరిగణలోకి తీసుకోనున్నారు. ఈ లెక్కల ఆధారంగానే ఒక బేస్ ఫీజును నిర్ణయిస్తారు. దానికి తగ్గట్టుగా తర్వాతి రెండేళ్ల ఫీజు డిసైడ్ చేయనున్నారు.విద్యాశాఖపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు విశ్రాంత న్యాయమూర్తి లేదా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దు చేయడంతో పాటు సంబంధిత సొమ్మును విద్యా సంస్థల నుంచి తిరిగి రాబట్టేలా చూడాలని నిర్దేశించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన సిఫార్సులను ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచించారు.మరోవైపు.. ఫీజుల నియంత్రణ పక్కాగా అమలు చేసేందుకు స్టేట్ లెవల్ ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీకి చైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ జడ్జిని గానీ, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీనిగాని నియమించాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. కాగా వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఫీజుల నియంత్రణను చేపట్టాలని ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేపట్టింది.

# రాజ్యసభ రేసులో 12 మంది



హైదరాబాద్, మార్చి 3, లక్ష్యం న్యూస్:

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం తీవ్ర పోటీనే నడుస్తోంది. దాదాపు డజను మంది నేతలు రేసులో ఉన్నారు. రెడ్డి సామాజికవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డిలు పోటీ పడుతున్నారు. బీసీ సామాజిక వర్గం నుంచి పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు, ఈరవత్రి అనిల్ కుమార్, మహిళా కోటాలో ఇటీవలే ఉమెన్ కమిషన్ ఛైర్మన్‌గా పదవీకాలం పూర్తి చేసుకున్న నేరెళ్ల శారదలు ఉన్నారు.ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య, మైనారిటీ నుండి అజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. కమ్మ సామాజికవర్గం నుంచి కుసుమకుమార్ ఢిల్లీ స్థాయిలో పైరవీ చేస్తున్నారు. ఖాళీ అవుతున్న రెండు సీట్లలో ఒకటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సుప్రీంకోర్టు అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీకి ఇవ్వాలని హైకమాండ్ ఎప్పుడో డిసైడ్ అయిందంటున్నారు. ఇప్పటికే తెలంగాణ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనను కంటిన్యూ చేయడం ఖాయమైపోయింది. ఇక రెండో సీటు కోసం పోటీ మామూలుగా లేదు. అయితే ఈ సీటు కూడా ఇప్పటికే పార్టీ అధిష్టానం డిసైడ్ చేసిందనే చర్చ పార్టీలో జోరుగా వినిపిస్తోంది.రెండో రాజ్యసభ సీటుకు పార్టీ అధిష్టానం వంశీచంద్ రెడ్డి పేరును ప్రతిపాదిస్తోందట. వంశీచంద్ గత పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. పార్టీ పాలసీ ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసిన వారికి మళ్లీ పదవులు ఇవ్వొద్దని..టికెట్ త్యాగం చేసిన వారికే ప్రయారిటీ ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. కానీ వంశీచంద్ పేరును అధిష్టానం ప్రపోజ్ చేసేసరికి..రాష్ట్ర నాయకత్వం గతంలో అనుకున్న విషయాన్ని తెరపైకి తెచ్చిందట. అయితే వంశీచంద్‌కు ఇవ్వాలంటూ ఏకంగా ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీనే సూచిస్తుండటంతో రాష్ట్ర నాయకత్వం కూడా ఏమీ చేయలేని పరిస్థితుల్లో పడిపోయిందట.తన విషయంలో రాష్ట్ర నాయకత్వం సహకరించదనే ఆలోచనతో..వంశీ..ప్రియాంక గాంధీతో చెప్పిస్తున్నారని హస్తం పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీకి జాతీయ స్థాయిలో వంశీ అవసరాలున్నాయని..రాజ్యసభ ఎంపీగా ఉంటే పార్టీకి మరింత ఉపయోగం ఉంటుందని ప్రియాంక గాంధీ చెబుతున్నారట. గతంలో జగిత్యాల ఎమ్మెల్యేగా ఓడిన జీవన్‌రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వలేదా అంటూ గుర్తు చేస్తున్నారట హస్తం పార్టీ పెద్దలు.రాజ్యసభ రేసులోకి వంశీచంద్ రావడంతో..కొత్త కొత్త ఆశావహులు తెరమీదకు వస్తున్నారట. వంశీచంద్‌ను సాకుగా చూపి..గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నేతల్లో చాలామంది రాజ్యసభ సీటు కోసం..తమ పేరును పరిశీలించాలని విజ్ఞప్తులు చేస్తున్నారట. ఇదే విషయాన్ని రాష్ట్ర నాయకత్వం పార్టీ అధిష్టానానికి చెబుతున్నా.. ప్రియాంకగాంధీ ససేమిరా అంటున్నారట. పార్టీకి ప్రస్తుతం దేశవ్యాప్తంగా డీసీసీల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తున్నందున వంశీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారట. అలా తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లను భర్తీ చేసేందుకు..కాంగ్రెస్ అధిష్టానమే ఇప్పటికే అభ్యర్థులను ఫైనల్ చేసిందన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనందున..నామినేషన్ల గడువులోపు ఈక్వేషన్లు ఏమైనా మారుతాయా? లేక అభిషేక్ మను సింఘ్వీ, వంశీచంద్‌రెడ్డి పేర్లు ఫైనల్ అయినట్లేనా అన్నది చూడాలి.

# వరంగల్ క్రికెట్ ప్రేమికులకు తీపి కబురు

వరంగల్, మార్చి 3, లక్ష్యం న్యూస్:

వరంగల్ జిల్లాలోని క్రికెట్ ప్రేమికులకు, యువతకు గుడ్‌న్యూస్. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు చురుగ్గా పనులు జరుగుతున్నాయని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మె?ల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులో ఈ స్టేడియం అందుబాటులోకి రానుందని చెప్పారు. క్రికెట్ స్టేడియం అందుబాటులోకి వస్తే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా జరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చారు.తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. తెలంగాణను దేశపు క్రీడా రాజధాని మార్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్.. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025ను ప్రవేశపెట్టారు. ఈ పాలసీలో భాగంగా 2036 ఒలింపిక్స్‌లో మన రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం సుమారు 200 ఎకరాల భూమిని కేటాయించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించారు.అందులో భాగంగా.. వరంగల్ జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు రెడీ అయ్యారు. ఈ విషయాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. త్వరలోనే జిల్లాకు క్రికెట్ స్టేడియం వస్తుందని చెప్పారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కడియం తెలిపారు. ప్రస్తుతం స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద ఉందని అన్నారు.కాగా, జిల్లా యువత చాలా కాలంగా క్రికెట్ స్టేడియం కోసం ఎదురు చూస్తోంది. ఈ మేరకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులోని 163 నేషనల్ హైవేకు సమీపంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)కు భూమి ఉంది. దీంతో ఆ ప్రాంతంలోనే స్టేడియం నిర్మాణం చేపడితే అనుకూలంగా ఉంటుందనే నిర్ణయానికి అధికారులు వచ్చారు.దీంతో కుడా పరిధిలోని 30 ఎకరాల భూమి వివరాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్‌కు అందజేశారు. ప్రస్తుతం ఈ ఫైల్ పెండింగ్‌లో ఉండగా.. త్వరలోనే స్టేడియం నిర్మాణానికి అనుమతులు రానున్నాయి. అదే జరిగితే క్రికెట్ ప్రేమికుల చిరకాల కోరిక తీరనుంది. వరంగల్ కేంద్రంగా అంతర్జాతీయస్థాయి మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే ఛాన్స్ ఉంటుంది.

# ఆదానీ ప్రాజెక్టుకు కండిషన్స్ అప్లై

విజయవాడ, మార్చి 3, లక్ష్యం న్యూస్:

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నాళ్లుగా రాజకీయ దుమారం రేపుతున్న అదానీ సోలార్ పవర్ ఒప్పందంపై చంద్రబాబు ప్రభుత్వం ఒక కీలకమైన, వ్యూహాత్మకమైన నిర్ణయం తీసుకుంది. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ, ఇప్పుడు కొన్ని కీలకమైన నిబంధనలు విధిస్తూ డీల్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమైంది.తాజా సమాచారం ప్రకారం, చంద్రబాబు ప్రభుత్వం 7,000 మెగావాట్ల పూర్తి స్థాయి ఒప్పందాన్ని కాకుండా, కేవలం 300 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు మాత్రమే ప్రస్తుతానికి అనుమతినిచ్చింది. ఇది ఒకరకంగా అదానీ గ్రూప్‌కు, సెకీ కి షాక్ ఇచ్చే నిర్ణయమే. ఫిబ్రవరి 26న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ప్రస్తుతానికి ఈ పరిమిత స్థాయి కొనుగోలు ద్వారా డీల్‌ను ఆపరేషనల్ మోడ్‌లోకి తెచ్చారు.ఈ ఒప్పందంలో ఏపీ ప్రభుత్వం విధించిన అతి పెద్ద నిబంధన ఏమిటంటే.. అంతర్రాష్ట్ర విద్యుత్ సరఫరా ఛార్జీలు, నష్టాలను రాష్ట్ర ప్రభుత్వం భరించదు. డెలివరీ పాయింట్ వరకు అయ్యే ఈ అదనపు ఖర్చులను సెకీ (ాఇఅఎ) భరించాలని ఏపీ స్పష్టం చేసింది. దీనివల్ల వాణిజ్యపరమైన రిస్క్ అంతా ఇప్పుడు సెకీ మీదే పడనుంది. ఒకవేళ సెకీ దీనికి అంగీకరిస్తేనే ఒప్పందం పూర్తి స్థాయిలో ముందుకు సాగుతుంది.గౌతమ్ అదానీ అప్పట్లో జగన్ మోహన్ రెడ్డిని కలిసిన తర్వాతే ఈ డీల్ కుదిరిందని, ఇందులో సుమారు రూ. 1,750 కోట్ల ముడుపులు చేతులు మారాయని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణల నేపథ్యంలోనే చంద్రబాబు ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసే అంశంపై తీవ్రంగా మల్లగుల్లాలు పడింది. అయితే, ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేస్తే చట్టపరమైన చిక్కులు, భారీ జరిమానాలు పడే అవకాశం ఉండటంతో, ప్రభుత్వం ఈ 'మధ్యేమార్గం' ఎంచుకున్నట్లు కనిపిస్తోంది.నాడు ఈ డీల్‌ను పెద్ద స్కామ్ అని తిట్టిన టీడీపీ, ఇప్పుడు అదే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. "అప్పుడు లంచాలు అన్నారు కదా, మరి ఇప్పుడు ఏ ప్రాతిపదికన ఓకే చేశారు?" అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. దీనికి సమాధానంగా.. తాము ఒప్పందాన్ని గుడ్డిగా అంగీకరించలేదని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కఠినమైన షరతులు విధించామని టీడీపీ సమర్థించుకుంటోంది.చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం వెనుక లోతైన రాజకీయ, ఆర్థిక వ్యూహం ఉంది. ట్రాన్స్‌మిషన్ ఛార్జీలను సెకీ మీదకు నెట్టడం ద్వారా రాష్ట్ర ఖజానాపై పడే అదనపు భారాన్ని తగ్గించారు. అదానీపై ఉన్న ముడుపుల ఆరోపణల నేపథ్యంలో డీల్‌ను పూర్తిగా




అంగీకరించకుండా, పరిమిత స్థాయికి తగ్గించడం ద్వారా విమర్శల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. డీల్‌ను రద్దు చేసి ఉంటే అంతర్జాతీయ పెట్టుబడిదారుల్లో రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉండేది. అది జరగకుండా జాగ్రత్త పడ్డారు.మొత్తానికి, అదానీ పవర్ డీల్ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం వేచి చూసే ధోరణిని అవలంబిస్తూనే, బంతిని సెకీ, అదానీ కోర్టులోకి నెట్టేసింది. ఈ షరతులకు అదానీ గ్రూప్, కేంద్ర సంస్థ సెకీ ఎలా స్పందిస్తాయనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# త్రిశూల్ వ్యూహంతో అమెరికా ఇజ్రాయిల్

న్యూఢిల్లీ, మార్చి 3, లక్ష్యం న్యూస్:

యుద్ధం అంటే గగనతలంలో గర్జించే జెట్లు, నేలపై పేలే బాంబులు అనుకుంటాం. కానీ ఈసారి కథ అక్కడి నుంచి మొదలుకాలేదు. ఇరాన్‌పై దాడి చేయాలనుకున్న ఇజ్రాయెల్-అమెరికా అద్భుతమైన స్కెచ్ వేశాయి. బాంబర్లు, జెట్లు ఇలా దాడిచేస్తే.. ఇరాన్ ఎయిర్‌డిఫెన్స్ సిస్టమ్ వారిని అడ్డుకుంటుందని తెలుసు. ఇందుకోసం మూడంచెల వ్యూహాన్ని అమలు చేశాయి. అసలు యుద్ధం మొదలైంది ఆకాశంలో కాదు... రాడార్ స్క్రీన్‌లపైనే.. ఇజ్రాయెల్-అమెరికా చేపట్టిన సైబర్, డెకాయ్, ఎయిర్ అటాక్‌లకు ఇరాన్ బిత్తరపోయింది. ఆధునిక వార్‌ఫేర్ ఏలా మారిపోతోందో ఈ అటాక్ కళ్లకు కట్టింది. ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఎందుకు పనిచేయలేకపోయింది? సూటిగా చెప్పాలంటే ? ప్రత్యర్థి సాంకేతిక సామర్థ్యం పూర్తిగా ఇరాన్‌కు అందనంత స్థాయిలో ఉంది. ఇరాన్ ఎయిర్ డిఫెన్స్‌ను ఛేధించడం కోసం యుఎస్ సైబర్ వార్‌ఫేర్‌ను ఉపయోగించింది. ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, సైబర్ ఆపరేషన్లు కలిసి రాడార్‌లలోకి నకిలీ డేటాను పంపించాయి. అంటే పదుల సంఖ్యలో యుద్ధ విమానాలు ఇరాన్ వైపు దూసుకొస్తున్నట్లుగా స్క్రీన్‌పై కనిపిస్తుంది.కానీ అవన్నీ వాస్తవాలు కావు. ఇరాన్‌లోని స్వదేశీ బావర్ వ్యవస్థలైనా, రష్యా నుంచి వచ్చిన ఎస్-300, ఎస్-400 బ్యాటరీలైనా ? ఒకేసారి వచ్చిన డిజిటల్ దాడిని తట్టుకోలేకపోయాయి. రాడార్ ఆపరేటర్‌కు ఏది నిజం? ఏది మోసం? అర్థం కాని పరిస్థితి.ఇదే సమయంలో వందల సంఖ్యలో డీకాయ్ డ్రోన్లు ప్రయోగించారు. ఇవి చిన్నవే. కానీ రాడార్‌కు మాత్రం ఎఫ్-15లు, ఎఫ్-16ల పెద్ద స్క్వాడ్రన్‌లా కనిపిస్తాయి. టెహ్రాన్ వైపు భారీ దళం దూసుకొస్తున్నట్టే సిగ్నల్ వస్తుంది. ఇక ఎయిర్‌డిఫెన్స్ సిస్టమ్ పూర్తిగా వాళ్ల వెంట పడుతుంది. డెకాయి డ్రోన్లను డీల్ చేయడంలో ఇరాన్ ఎయిర్‌డిఫెన్స్ సిస్టమ్ బిజీగా ఉన్న సమయంలోనే ఎఫ్-35, ఎఫ్-22లు ఇరాన్ భూభాగంపైకి వెళ్తాయి. అసలేం జరుగుతుందో ఇరాన్‌కు అర్థమయ్యే లోపు వారి రక్షణ ముఖద్వారం బద్దలైపోయింది.మొదటి దశ: టెహ్రాన్, ఇలామ్, ఖుజెస్టాన్ ప్రాంతాల్లోని సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సైట్లు, రాడార్ స్టేషన్లు, గాలి రక్షణ హెడ్‌క్వార్టర్స్‌ను టార్గెట్ చేశారు.రెండో దశ: బ్యాలిస్టిక్ మిస్సైల్ లాంచర్లు, నిల్వ కేంద్రాలపై దాడులు.మూడో దశ: సైనిక తయారీ పరిశ్రమలపై దృష్టి. దీర్ఘకాల యుద్ధ సామర్థ్యాన్ని బలహీనపరచడం లక్ష్యం.

ఇక అసలైన భౌతిక దాడి సముద్రంపై నుంచి మొదలైంది. ఇరాన్‌కు దగ్గరలో ఉన్న అమెరికన్ మిస్సైల్స్ పైకి లేచాయి. ఇవి శత్రు రాడార్‌లకు దొరక్కుండా చాలా తక్కువ ఎత్తులో దూసుకెళ్లాయి.అంతకుముందే ఎఫ్-35, ఎఫ్-22 రాప్టర్లు వెళ్లడంతో అప్పటికే రాడార్‌లపై తప్పుడు లక్ష్యాలు, ఎలక్ట్రానిక్ జ్యామింగ్ ? ఈ కలయికతో ఎయిర్ డిఫెన్స్ నెట్‌వర్క్ విచ్ఛిన్నం అయింది. ఆ సమయంలో చాలా తక్కువ ఎత్తులో వచ్చి టామ్‌హాక్స్ ఎస్-300,ఎస్-400 రాడార్ సైట్లు, కమాండ్ బంకర్లపై దాడి చేశాయి. సో.. శత్రుదేశాల ఎటాక్స్‌ను దేగకళ్లతో పర్యవేక్షించే డిఫెన్స్ సిస్టమ్‌కు కళ్లే లేకుండా పోయాయి. ఇరాన్ గగనతలంపైకి తమ ఫైటర్‌జెట్లు దూసుకువెళ్లేలా సేఫ్ కారిడార్‌ను విజయవంతంగా సృష్టించిన తర్వాత అసలు కథ మొదలైంది. ఎయిర్‌డిఫెన్స్, మిలటరీ స్థావరాలను ధ్వంసం చేశాక.. ఇక మిగిలిన లక్ష్యాలను ఛేధించడానికి బాంబర్స్ వచ్చేశాయి. అవి ఒకేసారి జెడామ్ బాంబులు, మిస్సైళ్లను తీసుకెళ్లగలవు. ఇందుకోసం ః-2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్లను తెచ్చారు. ఇవి భూమి మీదనే కాదు.. భూమిలోపల ఉండే బంకర్లను కూడా ధ్వంసం చేయగలుగుతాయి. అదే సమయంలో జోర్డాన్, యూఏఈ లోని అమెరికన్ బేస్‌ల నుంచి.. ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగల్స్ దూసుకొచ్చాయి. ఒక్కో జెట్ 19 జెడామ్ లు లేదా 28 చిన్న డయామీటర్ బాంబులు మోసుకెళ్లగలదు. ఇవి ప్రధానంగా మూవింగ్ టార్గెట్స్ ను ఛేధిస్తాయి. అంటే వాహనాలపై నుంచి



ప్రయోగించే సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్స్ సిస్టమ్‌ను గుర్తించి దానని ధ్వంసం చేస్తుందన్నమాట.. లోయల్లో దాగి ఉన్న మొబైల్ మిస్సైల్ లాంచర్లు, కమాండ్ సెంటర్లపై దాడులు జరిపాయి.ఎంతగా ప్లాన్ చేశారు అంటే ఒకసారి దాడి చేసిన తర్వాత ఇవి తిరిగి వెళ్లవు. మళ్లీ దాడి చేయడానికి వీలుగా వీటికి ఆకాశంలోనే ఇంధనాన్ని నింపే కూడా చేశారు. అందుకే ఇంధనాన్ని నింపుకుని వచ్చి మళ్లీ మళ్లీ దాడులు చేశాయి. ఇజ్రాయెల్, యుఎస్ అంత కచ్చితమైన స్కెచ్ వేశాయి. ఓ పక్క వైమానిక దళం డిస్ట్రక్షన్ చేసేస్తుంటే.. దానికి సపోర్ట్‌గా యూ ఎస్ నేవీ రంగంలోకి వచ్చింది. రెండు గంటల తర్వాత జూ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌లు అరేబియా సముద్రం నుంచి ఆపరేషన్ మొదలుపెట్టింది. దూరంగా ఉన్న అమెరికాను ఏం చేయలేక యుఎస్ మిత్రదేశాలపై దాడులు మొదలు పెట్టింది. యూఏఈలోని ఎయిర్ బేస్ పై దాడి చేశారు. బహ్రెయిన్‌లోని యూఎస్ నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ ప్రధాన కార్యాలయాన్ని కూడా టార్గెట్ చేశారు. సోమవారం సాయంత్రానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కార్యాలయంపై కూడా దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది.డికాయ్ ఆపరేషన్స్, సైబర్ ఎటాక్, వంటివి ఫ్యూచర్ వార్‌ఫేర్‌లో ఏ రీతిలో ప్రాధాన్యం వహిస్తున్నాయో ఈ ఆపరేషన్ చెబుతోంది.

## గుడిసెల కూల్చివేత చుట్టూ రాజకీయ దుమారం

ఖమ్మం, మార్చి 3, లక్ష్యం న్యూస్:

ఖమ్మంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఉన్న పేదల ఇళ్ల కూల్చివేత పొలిటికల్ హైడ్రామాకు దారితీసింది. భూదాన్ భూములు రెవెన్యూశాఖ పరిధిలో ఉంటాయి. అందులో కూల్చివేతలు చేపడితే..సంబంధిత శాఖ మంత్రికి సమాచారం ఉంటుంది. పైగా రెవెన్యూ శాఖ మంత్రి ఖమ్మం జిల్లాకే చెందిన మినిస్టర్. దీంతో పలువురు ప్రజా సంఘాల నేతలు భూదాన్ భూముల్లో కూల్చివేతలపై మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారట.అయితే కూల్చివేతల విషయం తనకు తెలియదని..ఖమ్మం కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారట మంత్రి పొంగులేటి. దీంతో రెవెన్యూ శాఖ మంత్రి, పైగా జిల్లా మినిస్టర్ పొంగులేటికి తెలియకుండా కూల్చివేతలు చేపట్టే అవకాశం ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది. అలా అయితే పొంగులేటిని కాదని కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చిందెవరు.? అధికారులే సొంత నిర్ణయం తీసుకుని డిమాలిషన్ చేశారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వెలుగుమట్ల ప్రాంతంలో గజం లక్షల రూపాయలు, ఎకరం కోట్ల రూపాయలు పలుకుతుందట. ఆ ప్రాంతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులకు భూములు ఉన్నాయని..లేదు మంత్రి పొంగులేటి సంబంధికులకే అక్కడ ల్యాండ్స్ ఉన్నాయని మరొకరు ఆరోపణలు చేసుకుంటుడం చర్చకు దారితీస్తోంది.తమ ల్యాండ్ పక్కనే భూదాన్ భూముల్లో పేదలు గుడిసెలు ఉంటే..తమ భూముల ధర పడిపోతుందనే సాకుతో ఆ భూముల్లో ఉంటున్న పేదల ఇళ్లను తొలిగించారనే ఆరోపణలు రాజకీయ దుమారాన్ని లేపుతున్నాయి. అయితే పేదల ఇళ్ల తొలగింపుకు మంత్రికి ఎటువంటి సంబంధం లేదని తుమ్మల అనుచరులు కొట్టిపారేస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై రాజకీయ జోక్యం ఎలా ఉంటుందని ఎదరు ప్రశ్నలు వేస్తున్నారట. కూల్చివేతలపై తనకు సమాచారమే లేదని పొంగులేటి చెబుతున్నారు.ఖమ్మం జిల్లాలోనే ముగ్గురు మంత్రులు ఉన్నారు. వీరిలో అందరికి కీలకమైన మంత్రి పదవులే ఉన్నాయి. అయితే పాలేరు ఎమ్మెల్యే, రెవన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవన్యూ శాఖ మంత్రికి తెలియకుండా భూదాన్ భూముల్లో కూల్చివేతలు సాధ్యమేనా.? అన్న డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు కూల్చివేతపై సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మంత్రి పొంగులేటిని ప్రశ్నించారు. కలెక్టర్ అనుదీప్‌కు ఫోన్ చేసి పేదల ఇళ్ల కూల్చివేతపై సీరియస్ అయ్యారు పొంగులేటి. తన శాఖకు సంబంధించి తనకు తెలియకుండా ఎలా కూల్చివేస్తారు..ఇదేం పద్ధతి అంటూ మండిపడ్డారు. ఇళ్లు కూల్చివేసిన భూదాన్ భూములు ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని..ఖమ్మం నియోజకవర్గం మంత్రి తుమ్మలది కాబట్టి తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పుకొస్తున్నారట మంత్రి పొంగులేటి. ఇళ్లు కూల్చివేసిన తర్వాత పలు రాజకీయ పార్టీలు రంగంలోకి దిగాయి. ఘటనాస్థలిని సందర్శించి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. అధికార పార్టీ మాత్రం తమకు ఎటువంటి సంబంధం లేదు..కోర్టు తీర్పును అధికారులు అమలు చేశారని చెప్పుకొస్తోంది.మంత్రి పొంగులేటి తనకేం సంబంధం లేదంటూ కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఇటు తుమ్మలకు సంబంధం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. అలాంటప్పుడు భూదాన్ భూముల్లో కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చిందెవరు.? రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి తెలియకుండానే డిమాలిషన్ చేపట్టారా.?తుమ్మల ప్రమేయం ఉందా? లేక ఆయన నియోజకవర్గ పరిధిలో కూల్చివేతలు జరిగాయి కాబట్టి అలిగేషన్స్ వస్తున్నాయా? అధికారులే కోర్టు ఆర్డర్స్ ప్రకారం ముందుకెళ్లారా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికైతే కూల్చివేతల వెనుక ఎవరున్నరన్నది క్లారిటీ లేదు. కాకపోతే ఖమ్మం జిల్లా మంత్రుల మధ్య మాత్రం కూల్చివేతలు కొత్త చిచ్చు పెట్టినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. భూదాన్ భూముల్లో పేదల కూల్చివేత ఇష్యూ ఎటుదారితీస్తుందో చూడాలి మరి.

# సనత్‌నగర్ టిమ్స్‌లో 'న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్

హైదరాబాద్, మార్చి 3, లక్ష్యం న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. 1000 పడకల సామర్థ్యంతో ఈ హాస్పిటల్ నిర్మిస్తుండగా.. ఉగాది నాటికి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక టిమ్స్‌లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. పేషెంట్లకు సత్వర వైద్యం అందించేందుకు న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్‌కు ఏర్పాటు చేస్తున్నారు. ఓ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఇటువంటి టెక్నాలజీ తీసుకురావటం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి.తెలంగాణలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో హైదరాబాద్ సనత్‌నగర్‌లో ప్రభుత్వం తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ హాస్పిటల్ ప్రారంభానికి ఇటీవల ముహుర్తం కూడా ఖరారు చేశారు. ఉగాది పండుగ రోజున అంటే మార్చి 19న ఈ ప్రతిష్టాత్మక 1000 పడకల ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది.ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఇక టిమ్స్ హాస్పిటల్ అందుబాటులోకి వస్తే తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. టిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక 'న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్' అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ తరహా సాంకేతికతను ప్రవేశపెట్టడం రాష్ట్రంలోనే ఇదే తొలిసారిసాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో కనిపించే ఈ విధానంలో గాలి పీడనం ద్వారా పనిచేసే పైప్‌లైన్ నెట్‌వర్క్ ఉంటుంది. దీని ద్వారా బ్లడ్ శాంపిల్స్ లేదా ఇతర మెడికల్ శాంపిల్స్‌ను హాస్పిటల్‌లోని ఒక విభాగం నుంచి మరొక విభాగానికి సెకన్ల వ్యవధిలో చేరవేయవచ్చు. అత్యవసర సమయాల్లో సిబ్బంది స్వయంగా ల్యాబ్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నిర్దేశిత స్టేషన్లలో శాంపిల్స్ ఉంచితే అవి నేరుగా ల్యాబ్‌కు చేరుకుంటాయి. ల్యాబ్ టెక్నీషియన్లు వెంటనే టెస్టులు నిర్వహించి, డిజిటల్ రూపంలో రిపోర్టులను క్షణాల వ్యవధిలోనే డాక్టర్లకు పంపుతారు. దీనివల్ల రోగుల నిరీక్షణ సమయం గణనీయంగా తగ్గుతుంది.ముఖ్యంగా యాక్సిడెంట్లు, గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో లేదా ఆపరేషన్ థియేటర్లలో రోగికి రక్తం ఎక్కించాల్సి వచ్చినప్పుడు ఈ వ్యవస్థ ప్రాణదాతగా మారుతుంది. తక్కువ సమయంలోనే క్లినికల్ నిర్ణయాలు తీసుకునేందుకు ఇది డాక్టర్లకు తోడ్పడుతుందని టిమ్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మహబూబ్ ఖాన్ వెల్లడించారు. ప్రభుత్వ వైద్య సేవలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని రూపొందించినట్లు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఏ నరేంద్ర తెలిపారు. న్యుమాటిక్ ట్యూబ్ సిస్టమ్‌తో పాటు, ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండేందుకు ప్రత్యేకమైన 'డర్టీ కారిడార్స్' వంటి నూతన డిజైన్లను ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్ అందుబాటులోకి వస్తే సామాన్యులకు అత్యున్నత స్థాయి సాంకేతిక వైద్య సేవలు వేగంగా అందనున్నాయని అన్నారు.


# త్వరలో లోకేష్ కు పట్టాభిషేకం ఊహాగానాలు



విజయవాడ, మార్చి 3, లలక్ష్యం న్యూస్:
ఆంధ్రప్రదేశ్ లో నారా లోకేష్ సీఎం అనే చర్చ అప్పుడప్పుడూ తెరపైకివస్తోంది. ఇటీవలి కాలంలో లోకేష్ కు పట్టాభిషేకం చేస్తారన్న సోషల్ మీడియాలో తరచూ టాపిక్ వైరల్ అవుతోంది. నిజానికి లోకేష్ డిప్యూటీ సీఎం అనే ప్రచారం కొంత కాలం సాగింది. టీడీపీ నేతలు కూడా వరుసగా ప్రకటనలు చేశారు. కానీ ఇలాంటి ప్రకటనలు చేస్తే ఊరుకునేది లేదని హైకమాండ్ హెచ్చరించడంతో అందరూ సైలెంటు అయిపోయారు. కానీ ఇప్పుడు సీఎం చర్చ వస్తోంది. టీడీపీలో చంద్రబాబు తర్వాత లోకేష్ దే నాయకత్వం. చంద్రబాబు ఇప్పటికిప్పుడు వైదొలిగే అవకాశాలు లేవు. ఎందుకంటే చంద్రబాబుకు దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నాయి. గతంలో లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వినిపించింది. అప్పట్లో కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేసినప్పటికీ, పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని వారించడంతో ఆ చర్చ సద్దుమణిగింది. అయితే లోకేష్ సీఎం అనే చర్చ మళ్ళీ తెరపైకి రావడం వెనుక కేడర్‌లో ఉన్న ఉత్సాహమే ప్రధాన కారణం. యువగళం పాదయాత్ర ద్వారా తనను తాను నిరూపించుకున్న లోకేష్‌కు తగిన గుర్తింపు దక్కాలనేది అభిమానుల కోరిక. కానీ, పార్టీ క్రమశిక్షణ దృష్ట్యా ఇలాంటి కీలక అంశాలపై అధిష్టానం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానంలో ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అమరావతి నిర్మాణం. రాజధానిని ఒక కొలిక్కి తీసుకురావడమే తన జీవిత ఆశయమని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడాలన్నా మరో పదేళ్ల సుదీర్ఘ కాలం పడుతుందనేది వాస్తవం. ఇటువంటి క్లిష్ట సమయంలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు పగ్గాలు వదిలిపెడతారనేది కేవలం ఊహ మాత్రమే. అమరావతి స్వప్నం సాకారం కాకుండా ఆయన సీఎం పీఠం నుంచి తప్పుకునే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారని, అక్కడ కీలక పదవి చేపట్టి రాష్ట్రంలో లోకేష్‌కు బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే, చరిత్రను పరిశీలిస్తే చంద్రబాబు ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదు. కింగ్ మేకర్‌గా తనకున్న లోక్ సభ ఎంపీల బలాన్ని ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉపయోగించారు తప్ప, తన సొంత పదవుల కోసం వాడలేదు. 1990లలోనే ప్రధాని పదవినే కాదనుకున్న ఆయనకు, ఇప్పుడు కేంద్ర మంత్రి పదవులపై ఆసక్తి ఉంటుందనుకోవడం పొరపాటే అవుతుందని టీడీపీ వర్గాలంటున్నాయి నిజానికి టీడీపీలో చంద్రబాబు తర్వాత వారసుడిగా లోకేష్ నాయకత్వంపై ఎవరికీ సందేహాలు లేవు. కానీ అది ఎప్పుడు జరగాలి? ఎలా జరగాలి? అనేదానికి కాలమే సమాధానం చెబుతుంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న గాసిప్స్ మాత్రమే. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు పాలనపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది కాబట్టి, లోకేష్ పట్టాభిషేకం అనే అంశం ప్రస్తుతానికి కార్యరూపం దాల్చడం అసాధ్యమని టీడీపీ వర్గాలు క్లారిటీ ఇస్తున్నాయి.

# కూటమిలో మిత్రుల మధ్యే పోటీ

ఏలూరు, మార్చి 3, లక్ష్యం న్యూస్:
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. అయితే ఈసారి పోరు అధికార, ప్రతిపక్షాల మధ్య కంటే.. అధికార కూటమిలోని పార్టీల మధ్యే ఎక్కువగా ఉండేలా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీ, ఈ ఎన్నికలను బహిష్కరించే యోచనలో ఉందన్న వార్తలు వినిపిస్తుండటంతో, ఇప్పుడు అందరి దృష్టి టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తుపైనే పడింది. పైన నేతలు చేతులు కలిపినా, కింద కేడర్ మనసులు కలవడమే ఇప్పుడు అసలైన సవాల్‌గా మారింది. కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ, ఈ సారి స్థానిక సంస్థల్లో సింహభాగం ఆశిస్తోంది. ఇటీవల రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వంటి నేతలు కోనసీమ లాంటి ప్రాంతాల్లో 80 శాతం స్థానాల్లో తామే పోటీ చేస్తామని బహిరంగంగా ప్రకటించడం కూటమిలో కలకలం రేపుతోంది. జనసేన బలంగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆ పార్టీ కేడర్ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను వదులుకోవడానికి సిద్ధంగా లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే మిత్రపక్షాల మధ్య ఫ్రెండ్లీ కాంటెస్ట్ పేరుతో అంతర్గత పోరు తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారుదశాబ్దాలుగా గ్రామస్థాయిలో బలమైన వ్యవస్థ ఉన్న తెలుగుదేశం పార్టీకి, స్థానిక ఎన్నికలు చావో రేవో లాంటివి. తమ గ్రామంలో పట్టు కోల్పోవడానికి ఏ నాయకుడూ ఇష్టపడడు. సీట్ల సర్దుబాటులో భాగంగా తమకు పట్టున్న గ్రామాలను మిత్రపక్షాలకు కేటాయిస్తే, టీడీపీ కేడర్ తిరుగుబాటు చేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పైస్థాయిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న సఖ్యత క్షేత్రస్థాయిలో ఓటర్ల బదిలీకి ఎంతవరకు ఉపయోగపడుతుందనేది అసలు ప్రశ్న. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్లడం కంటే బహిష్కరణ అస్త్రాన్ని ప్రయోగించడం ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకతను ప్రదర్శించాలని భావిస్తోంది. ఒకవేళ వైసీపీ బరిలో లేకపోతే, కూటమిలోని పార్టీలు ఒకరితో ఒకరు పోటీ పడటం ఖాయం. ప్రత్యర్థి లేని పోరాటంలో మిత్రపక్షాల మధ్య వైషమ్యాలు పెరిగి, అది ప్రభుత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం ఎమ్మెల్యేల స్థాయిలో కాకుండా, గ్రామ స్థాయిలో కమిటీలు వేసి సీట్ల సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. గతంలో ఎక్కడ ఎవరు బలంగా ఉన్నారో వారికే కేటాయించడం. నియోజకవర్గ



స్థాయిలోనే మూడు పార్టీల నేతలతో కమిటీలు వేసి వివాదాలు పరిష్కరించడం. స్థానిక సమస్యలపై కూటమి తరపున ఒకే అజెండాతో ప్రజల్లోకి వెళ్లడం వంటివి చేయాల్సి ఉంది. కూటమి నాయకత్వం ఈ చిక్కుముళ్లను విడదీయకపోతే, స్థానిక ఎన్నికలు మిత్రపక్షాల మధ్య విద్వేషాలకు దారితీసే ప్రమాదం ఉంది. అధికారాన్ని పంచుకోవడంలో చూపిన పరిణతిని, క్షేత్రస్థాయిలో సీట్ల పంపకంలో కూడా చూపిస్తేనే కూటమి ప్రయోగం విజయవంతమవుతుంది. లేనిపక్షంలో, ప్రత్యర్థి లేకపోయినా సొంత పార్టీల కుమ్ములాటలే కూటమికి అతిపెద్ద శత్రువులుగా మారతాయి.

# ఏపీ పేరు మార్పు రచ్చ...

కాకినాడ, మార్చి 3, లక్ష్యం న్యూస్:
ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రం పేరును మార్చిన సంగతి తెలిసిందే. అక్కడి ప్రజల కోరిక మేరకు కేరళం అని పేరు మార్చారు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ పేరును కూడా మార్చాలని డిమాండ్ మొదలైంది. గతంలో ఆంధ్ర రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ గా అవతరించింది. తరువాత తెలుగు నాడుగా మార్చాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు కేరళ పేరు మార్పుతో తెలుగు నాడుగా ఏపీని మార్చాలన్న వాదన వినిపిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ పేరు మార్పును ఊరుకోమని మరో వర్గం హెచ్చరిస్తోంది. అయితే తాజాగా ఈ తేనె తుట్టను కదిపారు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు. గతంలో ఎన్టీ రామారావు ఉమ్మడి ఏపీ ని తెలుగు నాడుగా మార్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ప్రముఖ ప్రవచన కర్తగా ఉన్నారు గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మికతతో పాటు చరిత్రను గుర్తుచేస్తూ ప్రవచనాలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో గతంలో ఏపీని తెలుగు నాడుగా మార్చేందుకు ఎన్టీఆర్ చేసిన ప్రయత్నాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ అనేది తెలుగు పదం కాదని.. ఆంధ్రప్రదేశ్ పేరులో తెలుగుదనం లేదు అని తేల్చేశారు. కేరళ వారికి ఉన్న పట్టుదల కూడా మనకు లేదని.. కేరళ ను కేరళంగా మార్చినట్టే.. ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగు నాడుగా మార్చాలని గరికపాటి కోరారు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ పేరు మార్పు పై చర్చ మొదలైంది. ఇదే అంశంపై భువనేశ్వరి పీఠాధిపతి స్వామి కమలానంద భారతి స్పందించారు. ఈ కొత్త చర్చ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే తెలుగు కాదా? రామాయణ కాలం నుంచి ఆంధ్రా అనే పదం ఉందంటూ ఆయన గరికపాటికి కౌంటర్ ఇచ్చారు.




అడిగేవాళ్లు లేరని అధిక ప్రసంగాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతటితో ఆగకుండా వింత పోకడలు, ఇంత ఆలోచనలు మంచిది కాదని.. తెలుగు నాడు అని మార్చినా ఎటువంటి సెంటిమెంటు ఉండదని.. ఇలాంటి మేధావులే ఏపీకి మద్రాస్ రాకుండా చేశారని విమర్శించారు. గరికపాటి తెలంగాణలో స్థిరపడ్డారని.. మా బ్రతుకులు ఎలా ఉండాలో మాకు తెలుసు అంటూ చురకలు అంటించారు. ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగునాడుగా మార్చాలనే ఆలోచన ఇప్పటిది కాదు. దీనికి దశాబ్దాల చరిత్ర ఉంది. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. ఆయన హయాంలోనే రాష్ట్రాన్ని తెలుగునాడుగా మార్చాలనే బలమైన ప్రతిపాదన వచ్చింది. అసెంబ్లీలో కూడా దీనిపై చర్చలు జరిగాయి. కానీ అప్పట్లో రాజకీయ పరిణామాలు, రాజ్యాంగపరమైన ఇబ్బందుల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు వీరి మధ్య జరిగిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి 1953లో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అప్పట్లో దీనిని ఆంధ్ర అని మాత్రమే పిలిచేవారు. 1956లో హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలు కలిసిన తర్వాత, ఉమ్మడి రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టారు. అప్పుడే కొందరు మేధావులు తెలుగునాడు పేరును సూచించినా, ఆనాడు ఆంధ్ర అనే పదానికే మొగ్గు చూపారు. 1969లో మద్రాసు రాష్ట్రం తమిళనాడుగా మారింది. ఇటీవలే ఒరిస్సా ఒడిశాగా, పాండిచ్చేరి పుదుచ్చేరిగా మారాయి. ఇప్పుడు కేరళను కేరళంగా మార్చాలని ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ క్రమంలోనే గరికపాటి వంటి వారు తెలుగు అస్తిత్వం కోసం పేరు మార్పును సమర్థిస్తున్నారు. భాషా పరంగా ఆంధ్ర అనేది ఒక జాతిని సూచించే పదం కాగా, తెలుగు అనేది భాషను సూచిస్తుంది. గరికపాటి వాదన ప్రకారం భాషా ప్రయుక్త రాష్ట్రంలో భాష పేరు ఉండాలి. చారిత్రక పరంగా చూస్తే శాతవాహనులను ఆంధ్రులు అని పురాణాలు పేర్కొన్నాయి. దాదాపు 2000 ఏళ్ల చరిత్ర ఈ పదానికి ఉంది. అందుకే దీనిని మార్చడం అంటే చరిత్రను చెరపడమే అని కమలానంద భారతి వంటి పండితుల వాదన. ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరు మార్చాలంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అనంతరం పార్లమెంటు ఆమోదంతో రాష్ట్రపతి సంతకం చేయాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పేరు మార్పు అనేది కేవలం భావోద్వేగపూరితమైన అంశం మాత్రమే కాదు, అది తెలుగు వారి అస్తిత్వానికి సంబంధించిన చర్చ. ఒకవైపు పురాణ కాలం నాటి ఆంధ్ర పదాన్ని గౌరవించే వారు, మరోవైపు భాషా గుర్తింపు కోసం తెలుగునాడు కావాలనే వారు ? ఈ ఇద్దరి మధ్య జరుగుతున్న ఈ పోరు ప్రస్తుతం ఏపీ రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో కాక రేపుతోంది. ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# టమాట రైతుల ఆవేదన

విజయనగరం, మార్చి 3, లక్ష్యం న్యూస్:
అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి అన్నట్టు ఉంది ఏపీలో టమాటా రైతుల వ్యవహారం. పంట గిట్టుబాటు అయినప్పుడు మద్దతు ధర ఉండదు. మద్దతు ధర ఉన్నప్పుడు పంట పండదు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, చీడపీడలు వెరసి రైతు పండిస్తున్న టమాటాకు సరైన గిట్టుబాటు దక్కడం లేదు. ఇప్పుడు టమాటా పరిస్థితి చూస్తుంటే.. పండించిన రైతు దుస్థితి చూస్తుంటే ప్రతి ఒక్కరికి గుండె తరుక్కుపోతుంది. పంట లేనప్పుడు కిలో 100 రూపాయలు ఉండే టమాటా ధర ప్రస్తుతం రెండు రూపాయలకు పడిపోయింది. కప్పు టీ కి నాలుగో వంతు అన్నమాట. పండించిన పాపానికి టమాటా పారేయలేక.. అమ్ముకోలేక అన్నదాత పడే బాధ అంతా కాదు. నెలరోజుల వ్యవధిలోనే టమాటా రైతు పరిస్థితి తలకిందులైంది. టమాటా పంటకు పెట్టింది పేరు మదనపల్లి. చిత్తూరు జిల్లాలో చాలా ప్రాంతాల్లో టమాటాను ఎక్కువగా పండిస్తారు. అలాగే ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలో సైతం ఈ ఏడాది రికార్డు స్థాయిలో పండించారు. అతి పెద్ద మార్కెట్ గా ఉన్న రామభద్రపురంలో ధర లేక టమాటా రైతులు బేల చూపులు చూస్తున్నారు. అయితే గత అనుభవాల దృష్ట్యా ఈసారి టమాటా పంటను అధికంగా వేశారు. గతంలో నష్టాలు అధికంగా రావడంతో.. వాటిని భర్తీ చేసేందుకు గాను ఈసారి పంటను ఎక్కువగా వేసుకున్నారు. దిగుబడి కూడా భారీగా వచ్చింది. ఎకరాకు 15 టన్నుల పంట వస్తుందని అంచనా వేస్తే.. ఏకంగా 20 టన్నుల దిగుబడి రావడం విశేషం. అయితే ఈ దిగుబడిని సాకుగా చూపి తక్కువ ధరకు అడుగుతున్నారు వ్యాపారులు. దీంతో రైతులకు ఏం చేయాలో తెలియడం లేదు. ఆరుగాలం కష్టపడి రైతులు పంటను పండించుకున్నారు. ఎక్కడ సాగుకు మందులు, ఎరువులు, కూలీల ఖర్చు కలిపి సుమారు 50 వేలు వరకు ఖర్చు పెట్టారు. కానీ ప్రస్తుత టమాటా ధరలు చూస్తుంటే కనీసం 20వేల రూపాయల కూడా రాని దుస్థితి. దీంతో తనకు తీవ్ర నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. కనీసం మార్కెట్ వరకు తీసుకురావడానికి అయ్యే రవాణా ఖర్చులు కూడా దొరకడం లేదు. ఆ రెండు రూపాయల కూడా మిగిలే పరిస్థితి లేదు. దీంతో పంటను కోయలేక రైతులు పొలాల్లోనే వాటిని విడిచిపెట్టారు. కొందరైతే పొలాల్లోనే కుప్పలుగా పోస్తూ వదిలేశారు. విజయనగరం జిల్లా రామభద్రపురం మార్కెట్లో రోజంతా నిరీక్షించినా టమాటా గురించి అడిగే నాథుడే కరువయ్యారని రైతులు చెబుతున్నారు. అయితే ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# గ్రామపంచాయితీలకు

## ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ఆదాయాలు




విజయవాడ, మార్చి 3, లక్ష్యం న్యూస్:
గ్రామ పంచాయితీల ఆర్థిక ఇబ్బందులను దూరం చేసేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ , బీపీఎస్ పథకాల ద్వారా వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయితీలకు వాటా ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు 50 శాతం,, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం, ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగానికి 20 శాతం నిధులు చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. ఈ కొత్త విధానంతో గ్రామ పంచాయితీలకు నిధుల కొరత తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు మంచి రోజులు రానున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయితీలతో పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు గానూ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త విధానం కింద గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల కింద సమీకరించిన ఆదాయంలో సగం వాటాను పొందుతాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం ఆదాయాన్ని కేటాయిస్తారు. మిగిలిన 20 శాతం రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగానికి వెళ్తుంది. చాలా వరకూ గ్రామ పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. ఈ విధానం ప్రకారం వాటికి కావాల్సిన నిధులు అందజేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. స్థానిక సంస్థల సాధికారత విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఈ నిర్ణయం తెలియజేస్తోందని ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ విధానం ప్రకారం క్రమబద్ధీకరణ పథకాల ద్వారా సమీకరించిన నిధులను తిరిగి అదే ప్రాంత అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టనున్నట్లు వివరించారు. గ్రామ పంచాయితీలకు సగం ఆదాయం కేటాయించడం ద్వారా, ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస అవసరాలైన పనులకు కూడా నిధులు లేక పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అనేక గ్రామ పంచాయతీలు సాధారణ పారిశుధ్య పనులను కూడా చేపట్టలేకపోతున్నాయి. ఎక్కువగా ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లపై ఆధారపడతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒఖీూ, ఃఖూ ఆదాయాలు స్థిరంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. గ్రామ పంచాయతీలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. రెగ్యులరైజేషన్ పథకాల ద్వారా సేకరించిన నిధులను స్థానికంగానే ఖర్చు చేయనున్న నేపథ్యంలో ఎక్కువ మంది తమ ఆస్తుల రెగ్యులరైజేషన్ కోసం ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేషన్ షాపులో..

## కందిపప్పు, రాగులు లేనట్లే..

విజయవాడ, మార్చి 3, లక్ష్యం న్యూస్:
ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకూ రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి నెల ప్రారంభం కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ సరుకుల పంపిణీ మొదలైంది. అయితే విశాఖపట్నం, అల్లూరి జిల్లా రేషన్ కార్డుదారులకు మాత్రం ఈ నెలలో కందిపప్పుతో పాటుగా రాగులు పంపిణీ కూడా జరగడం లేదు. కందిపప్పు పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోగా.. గత మూడు నెలలుగా పంపిణీ చేసిన రాగులు కూడా విశాఖ, అల్లూరి జిల్లావాసులకు ఈసారికి అందుబాటులో లేకుండా పోయాయి. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకుల పంపిణీ మొదలైంది. మార్చి ఒకటో తేదీ నుంచి నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నారు. లబ్ధిదారులకు బియ్యంతో పాటుగా అరకిలో పంచదార, కిలో గోధుమపిండి కూడా అందించనున్నారు. కొన్ని చోట్ల జొన్నలు, రాగుల పంపిణీ కూడా జరుగుతోంది. అయితే విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వంటి చోట్ల రాగుల పంపిణీ జరగడం లేదు. గత మూడు నెలలుగా రేషన్ కార్డుదారులకు రాగులను పంపిణీ చేశారు. అయితే మార్చి నెలలో మాత్రం ఇచ్చే పరిస్థితి లేనట్లు తెలిసిందిఅవసరాలకు తగిన మొత్తంలో రాగులు సరఫరా కాలేదని సమాచారం. ముఖ్యంగా ఒడిశా నుంచి రావాల్సిన రాగులు రాలేదని.. దీంతో విశాఖపట్నం, అల్లూరి జిల్లాలలో రాగుల పంపిణీ జరగనట్లు సమాచారం. మరోవైపు ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఆదివారాలతో సహా రేషన్ షాపులు.. లబ్ధిదారులకు అందుబాటులో ఉండనున్న సంగతి తెలిసిందే. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ, అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ రేషన్ దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. మరోవైపు ఏపీలో రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, గోధుమపిండి, రాగులు, జొన్నలు పంపిణీ చేస్తున్నప్పటికీ.. కందిపప్పు సరఫరా మాత్రం జరగడం లేదు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రాయితీపై కందిపప్పు అందిస్తే మధ్యతరగతి జీవికి కాస్త ఊరటగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఏపీలో కందిపప్పు పంపిణీ నిలిచిపోయి సుమారుగా ఏడాది కావొస్తోంది. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు నాణ్యత ఆధారంగా ధర రూ.110 నుంచి రూ.120 వరకూ పలుకుతోంది. రేషన్ దుకాణాల్లో కిలో కందిపప్పు. రూ.67లకే అందించేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు సరఫరా చేయాలని జనం కోరుతున్నారు. అయితే పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన కొత్తల్లో కొన్ని నెలలు పాటు కందిపప్పు సరఫరా చేశారు. ఆ తర్వాత కందిపప్పు పంపిణీ నిలిచిపోయింది.

# అద్దంకి నాంచారమ్మ తల్లి జాతరలో

## కానిస్టేబుల్ పై దాడి.



**అద్దంకి లక్ష్యం న్యూస్:**
మద్యం మత్తులో కానిస్టేబుల్ పై దాడి.
కానిస్టేబుల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.
కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో సోమవారం అర్ధరాత్రి కానిస్టేబుల్ పై ఇద్దరు యువకులు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.
సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు సమయంలో విశ్వనాధ పల్లి గ్రామంలో డీ జే తో వస్తున్న ఊరేగింపును డిజె సౌండ్ తగ్గించమని చెప్పిన కానిస్టేబుల్ పి.వేణుస్వామిపై పిట్టలంక గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మెడ పట్టుకుని దాడి చేశారు.
వెంటనే స్థానికులు,పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు.
పిట్టలంక గ్రామానికి చెందిన కోట మహేష్, కోట నరేష్ ఇద్దరు అన్నదమ్ములు కానిస్టేబుల్ పై ఇద్దరు కూడా దాడి చేశారు. కానిస్టేబుల్ వేణుస్వామిని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
వేణు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చాణిక్య తెలిపారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO